## విషయసూచిక


| | | |
|---|---|---|
| జీవనమంతయు... | ఛీఫ్ ఎడిటర్ | 3 |
| దివ్య బ్రాహ్మణుడు.... | గుండాబత్తిని | 4 |
| ప్రజాపతి బలియాగం | రెవ.జె.లాజరస్, జమ్మలమడుగు | 6 |
| లోకం తీరు | కె.ఇమ్మానియేల్‌రాజేంద్ర | 8 |
| దేవుని వాక్యము - | శ్రీమతి ఆలూరి నిర్మలా మాథ్యూస్ | 9 |
| బస్సులో నుండి - | సిస్టర్ .సువార్త కేరి, కావలి | 9 |
| జ్ఞాపకాలు | హన్నాకృప డెస్క్ | 10 |
| ఫాదర్ హయ్యర్ | ప్రొ ॥ టి.యస్.వి. ప్రసాదరావు, గుంటూరు | 12 |
| నవంబర్ నెల ప్రశ్నలు | శ్రీ పంతగాని గ్రేషియస్, ఏలూరు | 15 |
| విశ్వాసంలో .... | కొడవటికంటి | 16 |
| ఆయన చేసిన.. | హన్నాకృప డెస్క్ | 18 |
| కీ॥శే॥ వై . యస్. చిన్న కొండారెడ్డి, | | 20 |
| శ్రమల కొలిమి | రత్నకుమారి హానోకు, ఇబ్రహీంపట్నం | 22 |
| శతాధిక తెలుగు.. | రెవ.రావూరి కృపారావు, బాపట్ల | 24 |
| The Personal Word | రూడి లాక్ | 25 |
| నీ తల్లిని నీ తండ్రిని .. | హన్నాకృప డెస్క్ | 27 |
| యేసు కథ | కొడవటికంటి | 28 |
| దేవునికి కోపము ... | బ్ర ॥ డి. అబ్రహాం శామ్యూల్ శర్మ | 29 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 30 |



**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ - 51, డోర్ నెం.54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు-523 001

9866716506


**సంవత్సర కానుక : రూ. 200/-**

**ప్రియపాఠకులారా మీరు పంపే కానుక 500/- మించినప్పుడే ఆన్‌లైన్‌లో వేయండి.**

# HANNA KRUPA®

**Christian Devotional Monthly Magazine**


సంపుటి : 10 సంచిక : 7


THE NATIONAL CHURCH OF INDIA 1958

**ప్రభువగు యెహోవాయే నాకు బలము**


Editor :

**Rev. Nathaniel R. Kodavatikanti,**
B.Th.,M.A.,M.Phil

Cell : 9908822365

Hon. Editor :

**Rev. K. Vijaya Chandra**

Pastor, Hannahkrupa Memorial Church

Bangalore

Hon. Advisor :

**Yadavalli Prasada Rao**

Pay & Accounts Officer, Warangal

Patrons :

**Dr. Y.S. Purushotham Reddy**

Superintendent, Sri Rajareddy Hospital

Pulivendula

**Bishop.Rev. Dr. M.S. Santhavardhan**

Director, Good News Messengers, Guntur

**Dr. Pikkili Hussenaiah**

Sri Parvathi Nursing Home, Besthavaripeta


ఆన్‌లైన్ అకౌంట్ నెం. : **10957294362**

బ్రాంచి నెం. : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అకౌంట్ హోల్డర్ : కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు సెల్ : 9866716506

# జీవనమంతయు...



దేవుడు - మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదము అనుకొనినప్పుడు దేవుడు ఒక్కడు కాక త్రిత్వమైయున్నాడని తెలుస్తుంది.

దేవుడు నిర్మించిన నరుడు కూడా ఒంటరిగా జీవించలేనట్లుగా నిర్మించబడ్డారు. మానవ మనుగడ ఒంటరిగా సాగలేదు. కనుక మానవులలో ఎవరికి ఏమి ఇచ్చినా, అనుగ్రహించినా, అది సమిష్టిగా పంచిపెట్టటానికి ఇవ్వబడుతుంది కాని, తీసుకొనిన వ్యక్తి దాచిపెట్టుకోవటానికి కాదు. దాచిపెట్టిన వారిని, పనికిమాలిన ఆ దాసుని, చీకటి లోనికి (భవిష్యత్తు అంధకారము చేయబడిన జీవితం) త్రోసివేయబడును.

అసలు– మానవుడు ఎందుకు దాచిపెడుతున్నాడు. ఇతరులకు పంచిపెట్టుటకు ఆయన ఆరు రొట్టెలు, రెండు చిన్న చేపలను పట్టుకొని ఆకాశమువైపు కన్నులెత్తి ఆశీర్వదించి, ఆ రొట్టెలు విరచి వారికి వడ్డించుటకు తన శిష్యుల చేతికిచ్చాడు. లూకా అయితే – జనసమూహమునకు వడ్డించుటకై శిష్యుల కిచ్చెను. జనసమూహములకు వడ్డించుటకు (ఇచ్చుటకు) అనగా ఒక మనిషి ద్వారా మరొక మనిషికి దేవుడు తన ఆశీర్వాదాలను అందజేస్తున్నాడు.

కొండమీద ప్రసంగములో యేసు "భూమి మీద మీ కొరకు ధనమును కూర్చుకొనవద్దు" అన్నాడు. కూర్చుకొంటే ఆ ధనమును చిమ్మెట తినివేస్తుంది. చిమ్మెట కాని, తుప్పుకాని, దొంగకాని దాచిన ధనమును రహస్యంగా తీసుకొనేటప్పుడు ధనమును దాచిన వానికి హాని కలిగించకుండా తీసుకోలేడు.

అసలు ధనమును ఎందుకు దాచిపెడుతున్నారు? గొప్పతనముకోసం, కన్నులారా చూచుకోవటానికి మాత్రమే కాదు, అది ఒక విగ్రహారాధన. ఎలా అంటే కనపడని దేవునికి ఓ రూపము ఏర్పాటు చేసి, తద్వారా మనసులో దేవుడ్ని నిలుపుకోవటం తేలిక అని మనిషి భావించినట్లుగా కాక రాబోయే దినాల్లో గొప్ప అపాయము, గొప్ప రోగము వస్తే, డబ్బు అవసరం.

ఎవరు తీరుస్తారు? ఫలించి అభివృద్ధి చెంది విస్తరించి, భూమిని నింపమనిన దేవుని ఆశీర్వాదాన్ని మనిషి కుటుంబ నియంత్రణ పేరుతో వ్యతిరేకిస్తున్నాడు. భవిష్యత్తును గూర్చిన భయంతో మానవులు ఈ రోజుల్లో బిడ్డలను చాకలేము అనుకొంటున్నారు. మనల్ని పోషిస్తున్న దేవుడు మన కాళ్ళ క్రిందనున్న మట్టిలోనుండి మనకు ఆహారం పుట్టిస్తున్నాడని ఎరుగుటలేదు.

నీతిమంతుడు విశ్వాసము వలన జీవిస్తున్నాడు. విశ్వాస మూలము కానిది ఏదో అది పాపము. ఎంత సంపద ఉన్నా, బంధు బలగమున్నా, దేవునితో సహవాసం చెయ్యకుంటే, దేవునితో నడువకుంటే ఆ జీవితం దుఃఖమయము. ఆయన మాటలను ధ్యానించాలి. ఆయన చెప్పే ప్రతిమాట మన మంచి కొరకేనని మనం నమ్మాలి. బైబిల్‌లోని అక్షర, అక్షరము – ఆచరించదగినది. మనకు దేవుడిచ్చినది ఏదైనా మనం ఇతరులతో పంచుకొనినప్పుడే మనం దీవించబడి, ఈ భూమి మీద సంతోష సమాధానములతో జీవిస్తాము.

మన రేపటి అవసరాల కొరకు కూడ ఆలోచించవలసినదే! అందుకొరకు కూర్చుకొనవలసినదే! ఆ దాచిపెట్టటం కూడా జ్ఞానవంతమైనదిగా ఉండాలి. అజ్ఞానముగా దాచిపెట్టినది అనేకసార్లు హృదయవేదనకు గురి చేస్తుంది. అప్పుతీర్చలేని వ్యక్తులకు అప్పు ఇవ్వటం, వడ్డీకి ఆశపడి ప్రైవేటు బ్యాంకుల్లో దాయటం కాక, సురక్షితముగా డబ్బు దాచుకోవాలంటే నమ్మకమైన చోటు దేవుని దగ్గర దాచుకోవటమే! డిపాజిట్ చేయవలసిన విధానములన్నీ పరిశుద్ధ గ్రంథములో సూచింపబడినవి.

డబ్బు దాచుకోవటానికి కంపెనీ వారి నిబంధనలు మనం తెలుసుకొన్నట్లుగా బైబిల్‌లోని నిబంధనలు తెలుసుకోవాలని మన హృదయంలో ఆశించితే దేవుడే ముందడుగు వేసి మన యొద్దకు ఆయన ఏజంట్లని పంపిస్తాడు. మన డబ్బుకు దేవుడు జత చేసి ఇచ్చే వడ్డి చాలా గొప్పది. దీవెనకరమైనది.

**సశేషం**

# దివ్య బ్రాహ్మణుడు - ప్రభువైన యేసుక్రీస్తు!

**గుండాబత్తిని**

ఆయన అదృశ్య దేవుని స్వరూపియై, సర్వసృష్టికి ఆదిసంభూతుడై యున్నారు. **కొలస్సి 1:15**

వారు ప్రేమయందు అతుకబడి సంపూర్ణ గ్రహింపు యొక్క సకలైశ్వర్యము కలిగినవారై, దేవుని మర్మమైయున్న క్రీస్తును, సృష్టముగా తెలిసుకొన్నవారై, తమ హృదయము లలో ఆదరణ పొందవలెనని వారందరి కొరకు పోరాడు చున్నాను. **కొలస్సి 2:2,3**

ఏలయనగా దైవత్వము యొక్క సర్వపరిపూర్ణత, శరీరముగా, క్రీస్తు నందు నివసించుచున్నది.

**కొలస్సి 2:9**

ఆయన (యేసు) దేవుని స్వరూపము కలిగినవాడై యుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని, మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్నుతానే రిక్తునిగా చేసుకొనెను. **ఫిలిప్పి 2:6,7**

ఆయన (యేసు) దేవుని మహిమ యొక్క తేజస్సు ను ఆయన త్రిత్వముయొక్క మూర్తిమంతమునై యుండి, తన మహత్తుగల మాటచేత సమస్తమును నిర్వహించుచు, పాపముల విషయములో శుద్ధీకరణము తానేచేసి, దేవదూతలకంటే ఎంత శ్రేష్ఠమైన నామము పొందెనో, వారికంటే అంత శ్రేష్ఠుడై, ఉన్నత లోకమందు మహామహు డగు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండెను.

**హెబ్రీ 1:3,4**

**జాతి గుణ క్రియా రహితుడు, షడూర్మలును, షడ్భావ వికారాది దోషములు లేనివాడు, దోష రహితుడు , మోహ మత్సర్యాది దోష రహితుడు :**

పైన పేర్కొన్న నాలుగు లక్షణాలకు ఒకే జవాబు. దీని భావమేమిటనగా - ఏ పాపము, ఏ దోషము, ఏ రకమైన చెడుగు, చెడు వ్యసనము, ఏ విధమైన మచ్చ, మైలు లేని మహా పరిశుద్ధుడని అర్థము.

ఇక్కడ మహర్షి చాలా అద్భుతసత్యాన్ని దర్శించారు – అజస్య అను పదానికి జన్మలేనివాడు అని అర్థము. ఆయనే పరమ దేవుడు. పరమ ప్రభువు. ఇక్కడ మరొక వ్యక్తిని మహర్షి దర్శిస్తున్నారు. ఈ రెండవ వ్యక్తి ఆ పరమదేవుని స్వరూపము కలిగియుండి, ఈ లోకాన్ని సృష్టించారు. దేవుని స్వరూపం కలిగియుండి, ఈ లోకమును సృష్టించిన ఆ ఒక్కడు ఎవరని మహర్షి అడుగుచున్నారు.

దేవుడు తన వాక్కు ద్వారా, యేసుప్రభువును కలుగ జేసినారు. దేవుని స్వరూప, స్వభావ గుణ లక్షణాలన్ని యేసు ప్రభువులో రూపుదిద్దారు. దేవుడు యేసు ప్రభువును తన అద్వితీయ కుమారునిగా చేసుకొని, ఆయనచేత ఈ సృష్టినంతా చేయించారు. యేసును చూస్తే దేవుని చూసినట్లే.

**యేసుప్రభువు ఏమని చెప్పారో చూద్దాం:**

అప్పుడు ఫిలిప్పు – ప్రభువా! తండ్రిని మాకు కనుపరచుము, మాకంతే చాలునని ఆయనతో చెప్పగా యేసు – ఫిలిప్పు! నేనింతకాలము మీయొద్ద ఉండినను, నీవు నన్ను ఎరుగవా? నన్ను చూచిన వాడు తండ్రిని చూచియున్నాడు గనుక తండ్రిని మాకు కనుపరచుమని ఏల చెప్పుచున్నావు? తండ్రి యందు నేనును, నాయందు తండ్రియు ఉన్నామని నీవు నమ్ముటలేదా? నేను మీతో చెప్పుచున్న మాటలు నా యంతట నేనే చెప్పుటలేదు; తండ్రి నా యందు నివసించుచు తన క్రియలు చేయుచున్నాడు.

**యోహాను 14:8-10**

నేనును తండ్రియు ఏకమై యున్నామని వారితో చెప్పెను. **యోహాను 10:30**

అంతట యేసు బిగ్గరగా ఇట్లనెను – నాయందు విశ్వాసముంచు వాడు నాయందు కాదు, నన్ను పంపిన వానియందే విశ్వాసముంచుచున్నాడు. నన్ను చూచువాడు నన్ను పంపినవానినే చూచుచున్నాడు.

**యోహాను 12:44,45**

యేసు ప్రభువు దేవుని స్వరూపి.

ఈ భూమిమీద నరుడుగా పుట్టినవారిలో – పై యోగ్యతలు గల పరిశుద్ధుడు, నీతిమంతుడు, పావనమూర్తి యేసుప్రభువే!! వాక్యము చూద్దాము.

యేసుప్రభువు లోకాన్ని ఈ క్రింది విధముగా ప్రశ్నించారు:

నా యందు పాపమున్నదని మీలో ఎవడు స్థాపించును? నేను సత్యము చెప్పుచున్నయెడల మీరెందుకు నన్ను నమ్మరు? **యోహాను 8:46**

**నిర్వికల్ప సంకల్పుడు :**

నిర్వికల్ప సంకల్పుడనగా – అచంచలమైన, దృఢమైన సంకల్పము గలవాడని అర్ధము.

యేసుప్రభువు పరలోకము నుండి – మానవుల పాపశిక్షను ఆయన భరించి, పాప ప్రాయశ్చిత్త బలి పశువుగా సిలువలో తన ప్రాణమును అర్పించుటకై – ఈ లోకానికి వచ్చారు. ఆయన పవిత్రంగా జీవించి, తన పరిశుద్ధ రక్తాన్ని సిలువలో చిందించవలసియుంది. ఆయన ఏ పాపమైనను చేస్తే, ఆయన రక్తము మానవుల పాపమును కడుగుటకు పనికిరాదు.

యేసుప్రభువు చేత – మాట ద్వారా గాని, క్రియ ద్వారా గాని ఏదో ఒక పాపము చేయించాలని సాతానుడు, మానవులు ఎంతో ప్రయత్నం చేసి ఓడిపోయారు. యేసు ప్రభువు ఏ కర్తవ్యము కొరకు ఈ లోకానికి వచ్చారో ఆ కార్య సాఫల్యము కొరకు ఆఖరి వరకు అచంచల దీక్షతోను, దృఢ సంకల్పముతోను జీవించారు. అట్టి నిర్వి కల్ప సంక ల్పుడు యేసే అనుటకు ఋజువులు :

మన ప్రధాన యాజకుడు మన బలహీనతల యందు మనతో సహానుభవము లేనివాడు కాడు గాని, సమస్త విషయములలోను మనవలెనే శోధింపబడినను, ఆయన పాపములేనివాడుగా ఉండెను. **హెబ్రీ 4:15**

పవిత్రుడును, నిర్దోషియు, నిష్కల్మషుడును, పాపులలో చేరక ప్రత్యేకముగా ఉన్నవాడును, ఆకాశ మండలము కంటే మిక్కిలి హెచ్చయినవాడునైన యిట్టి ప్రధానయాజకుడు మనకు సరిపోయినవాడు.

ఆయన పాపము చేయలేదు; ఆయన నోటను ఏ కపటమును కనబడలేదు. ఆయన దూషింపబడియు బదులు దూషింపలేదు. ఆయన శ్రమపెట్టబడియు, బెదిరింపక, న్యాయముగా తీర్పు తీర్చు దేవునికి తన్ను తాను అప్పగించు కొనెను. **1 పేతురు 2: 22,23**

**శాంత్యాది సద్గుణములు గలవాడు,**
**దంభము, అహంకారములను లోపలకు చేరనీయనివాడు:**

ఈ రెండు అర్హతలలోని సారాంశము ఒక్కటే! దంభము, అహంకారము, గర్వము, అతిశయము లేకుండగ, శాంతి, సమాధానము మొదలగు సద్గుణములు గలవాడని భావము.

పై యోగ్యతలన్నియు యేసుప్రభువులో చూద్దాము. యేసుప్రభువు దీనుడుగా ఈ లోకములో అవతరిస్తారని ఒక ప్రవచనం:

సీయోను నివాసులారా! బహుగా సంతోషించుడి; యెరూషలేము నివాసులారా, ఉల్లాసముగా ఉండుడి; నీ రాజు నీతిపరుడును రక్షణగలవాడును, దీనుడునై, గాడిదను, గాడిదపిల్లను ఎక్కి, నీ యొద్దకు వచ్చుచున్నాడు.

**జెకర్యా 9:9**

యేసు ప్రభువు తనను హింసించే వారి యెదుట గొర్రెపిల్ల వలె సౌమ్యుడుగా యుంటారని ప్రవచనం :

మనమందరము గొఱ్ఱెలవలె త్రోవ తప్పిపోతిమి. మనలో ప్రతి వాడును తనకిష్టమైన త్రోవకు తొలిగెను. యెహోవా మన యందరి దోషమును అతనిమీద మోపెను. అతడు దౌర్జన్యము నొందెను. బాధింపబడినను అతడు నోరు తెరువలేదు. వధకు తేబడు గొఱ్ఱెపిల్ల, బొచ్చు కత్తిరించు వాని యెదుట గొఱ్ఱెయు మౌనముగా నుండునట్లు అతడు నోరు తెరువలేదు.

**యెషయా 53:6-7**

యేసు ప్రభువు దీనత్వమునకు మారుపేరు. ఆయనలో ఉన్న దీనత్వమునకు ఉదాహరణలు వెయ్యి చూపించనక్కర్లేదు. ఒక్కటే ఒక్కటి చాలు. అదే ఆయన తన శిష్యుల పాదాలు కడుగుట.

**సశేషం**

సీరియల్

# ప్రజాపతి బలియాగం

18

రెవ. జె. లాజరస్ , జమ్మలమడుగు

దాని యందలి వెలుగు ధగధగ మెరియు సూర్య కాంతము వంటి అమ్యూల్య రత్నమును పోలియున్నది. ఆ పట్టణమునకు ఎత్తయిన గొప్ప ప్రాకారమును, పండ్రెండు గుమ్మములును ఉండెను. ఆ గుమ్మముల యొద్ద పన్నిద్దరు దేవదూతలుండిరి. ఇశ్రాయేలుల పండ్రెండు గోత్రముల నామములు ఆ గుమ్మముల మీద వ్రాయబడియున్నది. తూర్పువైపున మూడు గుమ్మములు, ఉత్తరపు వైపున మూడు గుమ్మములు, దక్షిణపు వైపున మూడు గుమ్మములు, పశ్చిమ వైపున మూడు గుమ్మములున్నవి. ఆ పట్టణపు ప్రాకారము పండ్రెండు పునాదులు గలది. ఆ పునాదులపైన గొఱ్ఱెపిల్ల యొక్క పన్నిద్దరు అపోస్థలుల పండ్రెండు పేర్లు కనబడు చున్నవి. ఆ పట్టణము చచ్చౌకమైనది. దాని పొడుగు దాని వెడల్పుతో సమానముగానున్నది. ఆ పట్టణపు ప్రాకారము సూర్యకాంతములతో కట్టబడెను. పట్టణము సృష్టమగు స్పటికముతో సమానమైన శుద్ధ సువర్ణముగా నున్నది. ఆ పట్టణపు ప్రాకారపు పునాదులు అమూల్యమైన నానావిధ రత్నములలో అలంకరించబడి యుండెను.

పట్టణపు పునాధి – (1) సూర్యకాంతపు రాయి (2) నీలము 3) మమునారాయి (4) పచ్చి (5) వైఢూర్యము (6) కెంపు 7) సువర్ణరత్నము (8) రోమేధికము (9) పుష్య రాగము 10) సువర్ననల సునీయము (11) పద్మరాగము (12) సుగంధము.

దాని 12 గుమ్మములు, 12 ముత్యములు ఒక్కొక్క గుమ్మము ఒక్కొక్క ముత్యముతో కట్టబడినది. పట్టణపు రాజ వీధి శుద్ధ సువర్ణమయమై స్వచ్ఛమైన స్పటికమును పోలి యున్నది. దానిలో ఏ దేవాలయమును నాకు కనబడలేదు. సర్వాధికారియైన దేవుడు ప్రభువును గొఱ్ఱెపిల్లయు దానికి దేవాలయమైయున్నారు. ఆ పట్టణములో ప్రకాశించుటకై సూర్యుడైనను, చంద్రుడైనను దానికక్కరలేదు. దేవుని మహిమయే దానిలో ప్రకాశించుచున్నది. గొఱ్ఱెపిల్ల (యేసు) దానికి దీపం జనములు దాని వెలుగు నందు సంచరింతురు. భూరాజులు తమ మహిమను దానిలోనికి తీసుకొని వచ్చెదరు. గొఱ్ఱెపిల్ల యొక్క జీవ గ్రంథమందు వ్రాయబడిన వారే దానిలో ప్రవేశింతురు గాని, నిశిద్ధమైన ఏదైనను అసహ్యమైన దానిని, అబద్ధమైన దానిని జరిగించు వాడైనను దానిలోనికి ప్రవేశింపనే ప్రవేశింపడు. మరియు స్పటికము వలె మెరయునట్టి జీవజలముల నది దేవుని యొక్క గొఱ్ఱెపిల్ల యొక్కయు సింహాసనము యొద్ద నుండి ఆ పట్టణపు రాజవీధి మధ్యను ప్రవహించుట ఆ దూత నాకు చూపెను. ఆ నది యొక్క ఇవతలను, ఆవలను జీవ వృక్షముండెను. అది నెలనెలకు ఫలించుచు పండ్రెండు కాపులు కాయును. ఆ వృక్షము యొక్క ఆకులు జనములను స్వస్థపరచుటకై వినియోగించును.

ఇక మీదట శాపగ్రస్థమైనది ఏదియు దానిలో ఉండదు. దేవుని యొక్కయు, గొఱ్ఱెపిల్ల యొక్కయు సింహాసనం దానిలో ఉండును. ఆయన దాసులు ఆయనను సేవించుచు ఆయన ముఖదర్శనము చేయుచుందురు. ఆయన నామము వారి నొసల్ల యందుండును. రాత్రి ఇక ఎన్నడు ఉండును. దేవుడైన ప్రభువే వారి మీద ప్రకాశించును వారు యుగయుగములు రాజ్యము చేయుదురు. **ప్రకటన 21,22** అధ్యాయములు.

తండ్రియైన దేవుని ఎదుట పవిత్రమును, నిష్క లంకమైన భక్తియేదనగా – 1. దిక్కులేని పిల్లలను, విధవ రాండ్రను వారి ఇబ్బందిలో పరామర్శించుటయును, 2. ఇహలోక మాలిన్యము తనకంటకుండ తన్నుతాను కాపాడు కొనుటయునే (అసూయ, కుళ్ళు, క్రోధము, పగ, ద్వేషము, అహంకారము, గర్వము మొ॥) **యాకోబు 1:27**

దేవునికి నిజమైన ఆలయము ఆయన నిర్మించనిది.

మీరు దేవుని ఆలయమునై యున్నారనియు, దేవుని ఆత్మ మీలో నివశించుచున్నాడనియు మీరెరుగరా? ఎవడైనను దేవుని ఆలయమును పాడుచేసిన యెడల దేవుడు వానిని పాడుచేయును. దేవుని ఆలయము పరిశుద్ధమై యున్నది. మీరు ఆ ఆలయమై యున్నారు. **1కొరి 3:16-17**

**ధన్యతలు**

**1. ఆత్మ విషయమై దీనులైన వారు ధన్యులు, పరలోక రాజ్యము (మోక్ష) వారిది.**

**2. దుఃఖ పడువారు ధన్యులు, వారు ఓదార్చబడుదురు.**

**3. సాత్వికులు ధన్యులు, వారు భూలోకమును స్వతంత్రించుకొందురు.**

**4. నీతి కొరకు ఆకలి దప్పులు కలవారు ధన్యులు, వారు తృప్తిపరచబడుదురు.**

**5. కనికరము కలవారు ధన్యులు, వారు కనికరము పొందుదురు.**

**6. హృదయశుద్ధి కలవారు ధన్యులు, వారు దేవుని చూచెదరు.**

**7. సమాధాన పరుచువారు ధన్యులు, వారు దేవుని కుమారు లనబడుదురు.**

**8. నీతి నిమిత్తము హింసింపబడువారు ధన్యులు, పరలోక (మోక్ష) రాజ్యము వారిది.**

**మత్తయి 5:3,10** ప్రభువు పలుకులు.

**మనుష్యులను అపవిత్రపరచు పాపములకు మూలము (హృదయము లేక మనస్సు) :**

వెలుపల నుండి లోపలికిపోయి మనుష్యుని అపవిత్రునిగా చేయగలుగునది ఏదియులేదు. కాని లోపలి నుండి బయలువెల్లునవే మనుష్యుని అపవిత్రము చేయును. అది వాని హృదయంలో ప్రవేశింపక కడుపులోనే ప్రవేశించి బహిర్భూమిలో విడువబడును. ఇట్లు అది భోజన పదార్ధా లన్నిటిని పవిత్రపరచును. మనుష్యుని లోపలి నుండి బయలు వెల్లునది, మనుష్యుని అపవిత్రపరచును. లోపలి నుండి అనగా మనుష్యుల హృదయము (మనస్సు) లో నుండి **1. దురాలోచనలు 2. జారత్వములు 3. దొంగతనములు 4. నరహత్యలు 5. వ్యభిచారములు 6.లోభములు 7.చెడు తనములు 8. కృత్రిమములు 9. కామ వికారములు 10. మత్సరము (కుళ్ళు) 11. దేవదూషణము 12. అహం భావమును 13. అవివేకమును.**

ఈ చెడ్డవన్నియు లోపలి నుండి బయలువెళ్ళి మనుష్యులను అపవిత్రపరచును. ఇవి చేయువారు మోక్షానికి అర్హులుకారని యేసుప్రభువు చెప్పెను. **మార్కు 7:18-23**

"హృదయాంతరంగములను పరిశోధించువాడు దేవుడు (ప్రభువు) మాత్రమే."

**నీవు దీర్ఘాయుష్మంతుడవగునట్లు నీ తండ్రిని, నీ తల్లిని సన్మానించుము.**

జ్ఞానముగల కుమారుడు తండ్రిని సంతోషపరచును.
బుద్ధిలేని కుమారుడు తన తల్లికి దుఃఖమును పుట్టించును.
భక్తిహీనుల ధనము వారికి లాభకరముకాదు.
నీతి మరణము నుండి రక్షించును.
ధనమును నమ్ముకొనువాడు పాడైపోవును.
నీతిమంతులు చిగురాకువలె వృద్ధినొందుదురు.
ఒకని హృదయంలోని విచారము వానిని కృంగదీయును.
దయగల మాట వానిని సంతోషపెట్టును.
మృదువైన మాట క్రోధమును చల్లార్చును.
నొప్పించు మాట కోపమును రేపును.
హృదయము నిండినదానినిబట్టి నోరు మాట్లాడును.
జ్ఞానవంతురాలు తన ఇల్లు కట్టును.
మూఢురాలు తన చేతులతో తన ఇల్లు ఊడబెరుకును.
యదార్ధముగా ప్రవర్తించువాడు, దేవునియందు భయభక్తులు కలవాడు.
కుటిలచిత్తుడు దేవుని తిరస్కరించువాడు.
నాశనమునకు ముందు గర్వము నడుచును.
పడిపోవుటకు ముందు అహంకారమైన మనస్సు నడచును.
మేలుకు ప్రతిగా కీడుచేయువాని ఇంటి నుండి కీడు తొలగిపోదు.
నరుని ఆత్మ యెహోవా (దేవుడు) పెట్టిన దీపము.
గొప్ప ఐశ్వర్యము కంటే మంచి పేరును, వెండిబంగారముల కంటే దయయు కోరదగినవి.
త్రాగుబోతులును, తిండిపోతులును దరిద్రులగుదురు.
నిద్రమత్తు చింపిరిగుడ్డలు ధరించుటకు కారణమగును.
అతిక్రమములను (తప్పులను) దాచిపెట్టువాడు వర్ధిల్లడు.
వాటిని ఒప్పుకొని విడిచిపెట్టువాడు కనికరము పొందును.
లంచము పుచ్చుకొనుట జ్ఞానముగలవారి మనోనేత్రములకు గ్రుడ్డితనము కలుగచేయును. **"ఇవి సొలోమోను రాజు యొక్క సామెతలు"**

**(సమాప్తం)**

3

# లోకంతీరు

-చంటి

“ప్రభువా! ప్రభువా! మేము నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్ళ గొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా? అని చెప్పుదురు. అప్పుడు నేను – నేను మిమ్మును ఎన్నడును ఎరుగను; అక్రమము చేయు వారలారా! నా యొద్ద నుండి పొండని వారితో చెప్పుదును” మత్తయి 7:22,23. కాబట్టి దేవుని నామమున గొప్ప కార్యములు చేసే వారినే దేవుడు ఎరుగకపోతే, వారిని అనుసరించే క్రైస్తవులను మరి దేవుడు ఎరుగునా? ఎవరైతే దేవున్ని ప్రేమిస్తారో వారినందరిని దేవుడు ఎరుగుతాడు. వారికి రక్షణ ఖాయము. డబ్బుని ప్రేమించే వారు దేవున్ని ప్రేమించలేరు కాబట్టి వారికి రక్షణ లేనట్లే. “ప్రభువా, ప్రభువా! అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడుకాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును” మత్తయి 7:21.

ఒక యౌవనస్థుడైన ధనవంతుడు యేసుక్రీస్తు దగ్గరకు వచ్చి బోధకుడా! నిత్యజీవము పొందుటకు నేను ఏ మంచికార్యము చేయవలెనని ఆయనను అడిగెను. అందుకాయన – మంచి కార్యములను గూర్చి నన్నెందుకు అడుగుచున్నావు? మంచివాడొక్కడే. నీవు జీవములో ప్రవేశింపగోరిన యెడల ఆజ్ఞలను గైకొనుమని చెప్పెను. అతడు – ఏ ఆజ్ఞలని ఆయనను అడుగగా యేసు – నరహత్య చేయవద్దు, వ్యభిచరింపవద్దు, దొంగిలవద్దు, అబద్ధ సాక్ష్యము పలుకవద్దు, తల్లిదండ్రులను సన్మా నింపుము, నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమింపవలెను అనునవియే అని చెప్పెను. అందుకు యౌవ్వనుడు– ఇవన్నియు అనుసరించుచునే యున్నాను; ఇకను నాకు కొదువయేమని ఆయనను అడిగెను. అందుకు యేసు– నీవు పరిపూర్ణుడవగుటకు కోరిన యెడల, పోయి నీ ఆస్తిని అమ్మి బీదలకిమ్ము. అప్పుడు పరలోకమందు నీకు ధనము కలుగును. నీవు వచ్చి నన్ను వెంబడించమని అతనితో చెప్పెను. అయితే ఆ యౌవ్వనుడు మిగుల ఆస్తిగలవాడు గనుక ఆ మాట విని వ్యసనపడుచు వెళ్ళిపోయెను. మత్తయి 19:16–22.

యేసు తన శిష్యులను చూచి, ధనవంతుడు పరలోక రాజ్యములో ప్రవేశించుట దుర్లభమని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. ఇదిగాక ధనవంతుడు పరలోక రాజ్యములో ప్రవేశించుట కంటే సూదిబెజ్జములో ఒంటె దూరుట సులభమని మీతో చెప్పుచున్నాననెను. శిష్యులు ఆ మాట విని మిక్కిలి ఆశ్చర్యపడి, ఆలాగైతే ఎవడు రక్షణ పొందగలడని అడుగగా యేసు వారిని చూచి, ఇది మనుష్యులకు అసాధ్యమేగాని దేవునికి సమస్తమును సాధ్యమని చెప్పెను. మత్తయి 19:23–26.

కాబట్టి పై సందర్భాన్నిబట్టి చూస్తే మనుష్యులు చేసే నీతికార్యములనుబట్టికాక హృదయపూర్వకముగా దేవుని ప్రేమించుటనుబట్టియే రక్షణ ప్రాప్తిస్తుంది. ధనమును ప్రేమించే హృదయంతో దేవున్ని వెంబడించటం అసాధ్యము. ఆలాగైతే ఎవడు రక్షణ పొందగలడని శిష్యులు ఆశ్చర్యం వెలబుచ్చడంలో అర్థం, ఆలాగైతే ప్రపంచంలో ఎవడు రక్షణ పొందగలడు? ప్రపంచమంతా అలాగే ఉంది కదా! అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అప్పుడు యేసుప్రభువు – ఇది మనుష్యులకు అసాధ్యమే కాని దేవునికి సమస్తమును సాధ్యము అని చెప్పాడు. యేసుప్రభువు కాలంలోనే అంటే ఇప్పుడున్న విలాసవంతమైన జీవితం లేనికాలంలోనే అలాంటి పరిస్థితి ఉంటే, ఇప్పటి కాలంలో అది ఇంకెంత అసాధ్యము.

అయితే నేటి కాలంలో మనుష్యులు తమంతట తాముగా డబ్బు నుండి తప్పించుకోవడం అసాధ్యమే! కాని దేవున్ని ఆశ్రయించిన వారికి ఆయన తప్పక ధనాపేక్ష నుండి విడుదల దయచేస్తాడు. కాబట్టి ఈ లోకంలో మనిషి జీవించడానికి డబ్బుని ఆశ్రయించకుండా దేవున్ని ఆశ్రయించినట్లయితే, దేవుడు ఈ లోకంలో జీవించడానికి తగిన ధైర్యాన్నిచ్చి, వారి అవసరాలన్నీ తీర్చగల సమర్థుడు.

**సశేషం**

# నజరేయుడైన యేసు వాగ్ధానము చేయబడిన మెస్సీయా

| యేసు జీవత దశలు | ప్రవచనము | నెరవేర్పు |
|---|---|---|
| 1. యూదా గోత్రములో జన్మించుట | ఆది 4:9 | మత్తయి 1:1, హెబ్రీ 7:14 |
| 2. బెత్లేహేములో జన్మిస్తాడు | మీకా 5:2 | మత్తయి 2:1,5:6 |
| 3. కన్యక గర్భము ధరించును | యెషయా 7:14 | మత్తయి 1:22, 23 |
| 4. జన్మ సమయమున పసిపిల్లలు చంపబడెదరు | యిర్మియా 31:15 | మత్తయి 2:17,18 |
| 5. ముందుగా ఒకరు మార్గమును సరాళము చేయుదురు | యెషయా 40:3 | మత్త 3:3, 11:10-14 |
| | మలాకీ 3:1,4:5 | మార్కు 1:2-4 |
| 6. ఐగుప్తులో నుండి పిలువబడుదురు | హోషే 11:1 | మత్తయి 2:15 |
| 7. అభిషేకం పొందుట | యెషయా 61:1,2 | లూకా 4:18-21 |
| 8. సేవ ప్రారంభము | యెషయా 9:1,2 | మత్తయి 4:13-16 |
| 9. అక్రమములను భరించుట | యెషయా 53:4 | మత్తయి 8:17 |
| 10. ఆయనను నమ్మలేదు | యెషయా 53:1 | యోహా12:38, రోమా 10:4 |
| 11. నిర్నిమిత్తముగా పగపట్టిరి | కీర్త 69:4 | యోహాను 15:25 |
| 12. నా సహోదరులు నమ్మరు | కీర్తనలు 69:8 | యోహాను 7:5 |
| 13. ఇంటిని గూర్చి ఆసక్తి భక్షించుట | కీర్తన 69:9 | యోహాను 2:16,17 |
| 14. నిందించు వారి నిందలు | కీర్తనలు 69:9 | రోమా 15:3 |
| 15. గాడిదపిల్లనెక్కి నీ యొద్దకు వచ్చును | జెకర్యా 9:9 | మత్తయి 21:45; లూకా19:35,39 |
| | | యోహాను 12:13-15 |
| 16. తృణీకరింపబడినవాడాయెను | యెష 53:3 | మార్కు 9:12, 12:10-11 |
| | కీర్తనలు 69:8, 118:22 | యోహాను 1:11 |
| 17. అపోస్తులులలో ఒకడు నాశనపుత్రుడు | కీర్తనలు 109:8-13 | యోహాను17:12, అ.కాం.1:20 |
| 18. వెంబడించినవారిచేత మోసగింపబడెను | కీర్తనలు 41:9 | మత్తయి 26:15,16,47,50 |
| 19. 30 వెండి నాణెములకు అప్పగింపబడుట | జెకర్యా 11:12 | మత్తయి 26:15 |
| 20. శిష్యులు చెదరిపోవుదురు | జెకర్యా 13:7 | మత్తయి 26:31,56 |
| 21. అన్యాయపు తీర్పు పొందుట | యెష 53:7 | మార్కు 15:1-15 |
| 22. అబద్ధ సాక్ష్యము చెప్పుటకు ముందుకు వచ్చెదరు | కీర్తనలు 35:11 | మత్తయి 26:59-61 |
| 23. నేరము మోపిన వారి యెదుట నిశ్శబ్దముగా నుండెను | యెష 53:8 | మత్తయి 27:12-14 |
| 24. చెంపమీద కొట్టుదురు | యెషయా 50:6, మీకా 5:1 | మార్కు 14:65 |
| 25. మ్రానుమీద వ్రేలాడదీసెదరు | కీర్తనలు 22:16 | మార్కు 15:25 |

**డి. అబ్రహాం శామ్యేల్ శర్మ, రిటైర్డ్ డిప్యూటీ చీఫ్ కంట్రోలర్ రైల్వే, నిడుబ్రోలు.**

# యేసు ప్రభువు అల్లాతో సమానుడు

గుండాబత్తిని

10. అల్లా అని ఎవరూ పేరు పెట్టుకోరు. అది దేవుని పేరు గనుక. అలాగే యేసు క్రీస్తు (జీసస్ క్రైస్ట్) అని కూడా ఎవరూ పేరు పెట్టుకోరు. ఎందుకంటే యేసు ప్రభువు అల్లాతో సమానుడు కాబట్టి.

**11. అల్లా యేసునకు గ్రంథము, జ్ఞానము, ధర్మశాస్త్రము, సువార్త నేర్పించారు. సుర 3:48**

ఈ వచనం ప్రకారం అల్లా యేసు ప్రభువుకు గ్రంథము, జ్ఞానము, తౌరాత్ (ధర్మశాస్త్రం), ఇంజీలు (సువార్త) నేర్పించారు. యేసు ప్రభువు పుట్టినరోజే అల్లా తనకు సమస్తం నేర్పాడని ఊయలలో నుండే మాట్లాడినాడు. ఇవన్నీ అల్లా ఎప్పుడు నేర్పించారు? అనగా యేసు ప్రభువు పుట్టకముందే నేర్పించారు. దీనినిబట్టి చూస్తే యేసు ప్రభువు పుట్టకముందే పరలోకములో అల్లాతో పాటు ఉన్నారనేగా అర్థము.

మానవులెవరూ పుట్టకముందు పరలోకములో ఉండరు (సుర 19:9; 6:123). కావున యేసు ప్రభువు మానవుడు కాదని దీనిద్వారా తెలియుచున్నది.

మరొక విషయం: మరియ యేసుప్రభువును గర్భము ధరించి ఏకాంత ప్రదేశానికి వెళ్ళిపోయి, ఒక ఖర్జూరపు చెట్టు క్రిందకు చేరింది. పురిటి నొప్పులతోను, ఆకలి దాహముతోను బాధపడుచూ – నేను చనిపోతే బాగుండును అనుకున్నది. అప్పుడామెకు ఒక స్వరము వినబడింది.

“నీవు దుఃఖపడవలదు. నీకు క్రిందుగా నీ ప్రభువు ఒక యూటను సృష్టించెను. ఖర్జూరపు చెట్టు మొదలు పట్టి విదిలింపుము. తాజా ఖర్జూరపు పండ్లు నీపై పడును. ఇక నీవు తిని త్రాగుము. కన్నుల పండుగ చేసుకొనుము” నీ వెవ్వనినైన చూచితివేని “నేను దేవుని కొఱకు ఉపవాస వ్రతము దాల్చితిని, కావున ఈ దినమున ఏ మానవునితో నైనను మాటలాడను” అని పలుకుము.

సుర 19:22-26

ఈ మాటలు మరియతో చెప్పినది కడుపులోనున్న యేసుప్రభువు అని కొందరు ఇస్లాం పండితులు వ్యాఖ్యాని స్తున్నారు.

(సహీ ఇంటర్నేషనల్ అనువాదం 410 పేజి చివరి భాగం – 753వ పాయింట్) తల్లి కడుపులో ఉండి మాటలా డినవారు గాని, పుట్టగానే మాట్లాడినవారు గాని ఎక్కడైనా ఉన్నారా? ఇది యేసుప్రభువు దైవత్వానికి ఒక నిదర్శనం.

**12. ఏ మానవునికి లేని యేసుప్రభువు బిరుదులు.**

**ఖురాన్:**

దేవుని ఆత్మ – ఈసా రుహల్లా – సుర 4:171
దేవుని వాక్కు – ఈసా కలీమతుల్లా – సుర 7:171
దేవుని సత్యవాక్కు – ఈసాఖులు అల్‌హాఖ్ – సుర 19:35
దేవుని దయ – ఈసా రహంతుల్లా – సుర 19:21
దేవుని సూచన – ఈసా ఆయతుల్లా – సుర 19:21
అందుచేత ఈసాను చూస్తే – అల్లాను చూసినట్లే
ఈసా మనతో ఉంటే – అల్లా మనతో ఉన్నట్లే
ఈసా మాట వింటే – అల్లా మాట విన్నట్లే

**బైబిల్:** దేవత్వము యొక్క సర్వ పరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించుచున్నది. **కొలస్సీ 2:9**

ఆయన (యేసుప్రభువు) దేవుని మహిమ యొక్క తేజస్సును, ఆయన తత్వము యొక్క మూర్తిమంతమునై యుండి, తన మహత్తుగల మాటచేత సమస్తమును నిర్వ హించుచున్నారు. **హెబ్రీ 1:3,4**

అప్పుడు ఫిలిప్పు – ప్రభువా! తండ్రిని మాకు కనబరచుము, మాకంతే చాలునని ఆయనతో చెప్పగా యేసు – ఫిలిప్పూ! నేనింతకాలము మీ యొద్ద ఉండినను నీవు నన్ను ఎరుగవా? నన్ను చూచినవాడు తండ్రిని చూచి యున్నాడు గనుక తండ్రిని మాకు కనుపరచుమని యేల చెప్పుచున్నావు? తండ్రియందు నేనును నా యందు తండ్రియు ఉన్నామని నీవు నమ్ముట లేదా? నేను మీతో చెప్పుచున్న మాటలు నా యంతట నేనే చెప్పుట లేదు; తండ్రి నాయందు నివశించుచు తన క్రియలు చేయు

చున్నాడు. **యోహాను 14: 8 - 10**

మానవులకు ఇలాంటి బిరుదులుండవు. కావున యేసుప్రభువు దేవునితో సమానుడని దీని ద్వారా కూడా తెలుసుకోవచ్చును.

13. సైతానుడు - పుట్టిన ప్రతి బిడ్డను తన వ్రేళ్ళతో గిల్లుతాడు. కాని మరియను, యేసుప్రభువును మాత్రము ముట్టలేకపోయాడు. క్రింది హదీసు చదవండి.

యేసుప్రభువు, అల్లాతో సమానుడు గనుకనే ఆయనను సైతానుడు ముట్టలేకపోయాడు. మరియను ఎందుకు ముట్టలేకపోయాడు? అల్లాతో సామానుడైన దివ్యపురుషుని గర్భము దాల్చబోయే స్త్రీ గనుక ఆమెను కూడా సైతానుడు ముట్టలేకపోయాడు.

14. దేవుడు 'ఓ ఈసా! నేను నిన్ను తీసు కొందును. నా యొద్దకు నిన్ను ఎత్తుకొందును. అవిశ్వాసు లనుండి నిన్ను తప్పింతును. నిన్ను అనుసరించిన వారిని పునరుత్థాన దినము వరకు అవిశ్వాసులకు పైగా నున్నట్లు చేయుదును. పిదప మీరందరు నా యొద్దకు మరలి రావలసియున్నది. మీరు కలహించుచున్న విషయమును గూర్చి తీర్పు చేయుదును.

అవిశ్వాసులైన వారిని ఇహమునందును, పరము నందును కఠినముగా శిక్షింతును. వారికి ఎవరును సహాయకులు ఉండరు. సుర 3:55,56

<u>పై వచనం ప్రకారం - యేసు ప్రభువుతో అల్లా ఇలా చెప్పారు</u>

1. నేను నిన్ను తీసుకొని - నా యొద్దకు ఎత్తుకుంటాను.
2. నీ మీద మోపబడిన దేవదూషణ నేరాలన్నింటి నుండి నిన్ను తప్పిస్తాను.
3. నిన్ను అనుసరించిన వారిని - నిన్ను తృణీకరించిన వారికంటే, పునరుత్థాన దినము వరకు అధికులుగా చేస్తాను.
4. అప్పుడు మీరందరూ నా యొద్దకు వస్తారు. నీకును, వారికిని మధ్యనున్న విభేధాలన్నిటిని బట్టి తీర్పుతీర్చుతాను.
5. విశ్వాసమును తృణీకరించివారిని - ఇహమందును, రాబోవు లోకమందును తీవ్రముగా శిక్షిస్తాను.
6. వారికి సహాయపడువారు ఎవరూ ఉండరు.

పై వచనమును, దాని విశ్లేషణను బట్టి చూడగా, యూదులు యేసుప్రభువుపై మోపిన నిందలు, దూషణలను బట్టి వారిని అల్లా కఠినంగా శిక్షిస్తానంటున్నారు. వారు మోపిన దేవదూషణ నిందలేమిటో చూద్దాము:

దేవునిలో సమానుడని చెప్పుకున్నందుకు :

ఆయన విశ్రాంతి దినాచారము మీరుట మాత్రమే గాక, దేవుడు తన సొంత తండ్రి అని చెప్పి, తన్ను దేవునితో సమానునిగా చేసుకొనెను గనుక, ఇందు నిమిత్తమును యూదులు ఆయనను చంపవలెనని మరి ఎక్కువగా ప్రయత్నము చేసిరి. **యోహాను 5:18**

**దేవుడనని చెప్పుకొన్నుందుకు :**

యూదులు ఆయన (యేసుప్రభువు)ను కొట్ట వలెనని మరల రాళ్ళు చేత పట్టుకొనగా, యేసు - "తండ్రి యొద్ద నుండి అనేకమైన మంచి క్రియలను మీకు చూపితిని. వాటిలో ఏ క్రియ నిమిత్తము నన్ను రాళ్ళతో కొట్టుదరని వారినడిగెను. అందుకు యూదులు - నీవు మనుష్యుడవై యుండి దేవుడనని చెప్పుకొనుచున్నావు" గనుక దేవదూషణ చేసినందుకే నిన్ను రాళ్ళతో కొట్టుదుము గాని, మంచి క్రియ చేసినందుకు కాదని ఆయనతో చెప్పిరి.

**యోహాను 10:31-33**

పై నున్న మూడు బైబిల్ వచనాలను బట్టి చూడగా యూదులు ఎందుకు యేసుప్రభువును ఎదిరించారో తెలియు చున్నది. ఆయన దేవునితో సమానునిగా చేసుకున్నందున యూదుల యేసు ప్రభువును చంపారు.

యూదులు యేసు ప్రభువును చంపుట కొరకు మోపిన నిందలను అల్లా అంగీకరించుట లేదు. అందును బట్టి యూదులను కఠినంగా శిక్షిస్తానంటున్నారు.

దీనినిబట్టి చూడగా - యేసు ప్రభువు తనతో సమానుడనే విషయం - అల్లా అంగీకరిస్తున్నారని తెలియు చున్నది.

**గుండాబత్తిని - రచనలు కావలసినవారు ఈ చిరునామాకి వ్రాయండి :**

గుండాబత్తిని దేవదానం,
ఎ.బి.యస్.ఇ.బి. కాలనీ,
సీతమ్మధార, విశాఖపట్నం - 13

# ఫాదర్ హ్యూయ్యర్ (1793 - 1873)

**(ఆంధ్రలో సేవ 1842 - 1871)**

ఇచ్చట ఆయన తెలుగు భాషను నేర్చుకొనుటకు ఏర్పాటు చేశారు హయ్యరుగారు. తరువాత 1845 జనవరి లో ఆయనను రాజమండ్రి తీసుకొని వెళ్ళారు. సొసైటీ వారి ప్రధమ కేంద్రమును స్థాపించారు. కనుక ఆంధ్ర ఎవాంజె లికల్ లూథరన్ సంఘము గుంటూరు నుండి రాజమండ్రి వరకు విస్తరించింది. దేవుని రాజ్యమునకు ఎల్లలు (హద్దులు) ఉండవను విషయము తేటతెల్లమగుచున్నది. వాలెట్ గారు రాజమండ్రి వచ్చు నాటికి ఆంగ్ల ప్రభుత్వము పక్షముగా సర్ ఆర్థర్ కాటన్ గారు గోదావరి నదిపై ధవళేశ్వరం వద్ద ఆనకట్ట కట్టుచుండిరి. అందు దేశవిదేశీయు లెందరెందరో పనిచేయుచుండిరి. వారికి సువార్తను అందించవలసిన అవసరము ఎంతైనా ఉంది. హయ్యరు గారు గుంటూరులో చేసినట్లే, వాలెట్‌గారు రాజమండ్రిలో ఒక ఆంగ్లో - వర్నాక్యులర్ స్కూలును, ఒక తెలుగు స్కూలును (1845)లో స్థాపించారు. వాలెట్‌గారు వచ్చిన సంవత్సరం లోపే ఇద్దరు మిషనరీలు గ్రానింగ్, హైసీగార్లు, జూలై 22, 1846లో రాజమండ్రి అరుదెంచిరి. కాటన్ దొరగారు మిషనరీలను ప్రోత్సాహించి, సుమారు రూ. 1300/-లు ఆర్థిక సహాయము చేసిరి. గుంటూరులో స్టోక్స్‌గారు ఎలా సహాయం అందించారో అలాగుననే రాజమండ్రిలో సర్ ఆర్థర్ కాటన్ గారు సహాయమందించారు. మరియు రాజమండ్రి కలెక్టర్ ట్రెఫెండర్ గార్స్‌గారు, ప్రధాన ఇంజనీరు కల్నల్ ఎ. లాయి గారు, కెప్టెన్ టేయిలర్ గారు సువార్త సేవకు సహాయ మందించుచుండిరి. 1854లో అమెరికా నుండి రూ. 300 లు మాత్రమే రాగా రాజమండ్రి ధవళేశ్వరంలో నివసించు చున్న ఆంగ్లేయులు రూ. 1300 సహాయం అందించి, వారి యొక్క క్రైస్తవ దాత్రుత్వమును చాటుకొన్నారు. ఒక వైపున ఆనకట్టపని, మరియొకవైపున సువార్త వ్యాప్తి జరుగు చుండెను. సంఘమయితే విస్తరించుచున్నది గాని దానికి అవసరమగు నిధులు సన్నగిల్లుచున్నవి. సేవ చేయుచున్న మిషనరీలు మాత్రము ఆర్థిక యిబ్బందుల నెదుర్కొను చున్నారు. కనుక ఉత్తర జర్మనీ మిషనరీ సొసైటీ వారు ఆలోచన చేసి, వారి ఆధ్వర్యములోని రాజమండ్రి మిషనును గుంటూరు మిషనులో 1856లో విలీనము చేశారు. వాలెట్ గారు రాజమండ్రి, ఏలూరు ప్రాంతములలో సుమారు ఏడు సంవత్సరములు పని చేశారు.

తదనంతరము జర్మనీ వెళ్ళి, మరలా తిరిగి ఇండియాకు వచ్చిరి. అయితే లూథరన్ సంఘమునకు రాజీనామా చేసి (మార్చి 9, 1851) లండన్ మిషన్‌లో చేరారు. బళ్ళారి ప్రాంతములో సుమారు ఏడు సంవత్సరాలు సేవ చేసిన తర్వాత తన స్వదేశమైన జర్మనీకి తిరిగి వెళ్ళినాడు. అక్కడ సేవచేయుచు తాను పదవీ విరమణ చేయు వరకు జర్మనీలోనే సేవ చేసినాడు.

హయ్యరు గారి విషయానికి వస్తే, మూడు దినములలో గొప్ప బాప్తీస్మ కార్యక్రమములు జరిగినవి. పోలేపల్లెలో 22 మందికి, కోలగొట్లలో 22 మందికి, గుడిపాడులో 5 మందికి బాప్తీస్మములిచ్చినారు హయ్యరు గారు. ఇంతకంటే గొప్ప విజయమేముంటుంది? గురజాల తిరిగి వచ్చి115 మందికి గొప్ప విందు చేశారు. గురజాలలో హయ్యరు గారు స్థాపించిన వసతి గృహమందు 80 మంది విద్యార్థులుండెడివారు. వారిలో చిన్నమోషే చాలా తెలివైన వాడు, చురకైనవాడు కూడా. హయ్యరు గారి అభిమాన పాత్రుడు. ఉన్నట్టుండి చిన్న మోషే కాయిలా పడినాడు. ఎంతో వైద్య పరిచర్య జరిగింది. అయినా లాభం లేక పోయింది. చిన్నమోషే మరణించినాడు. అతని మరణము హయ్యరు గారికి తీవ్ర మనస్తాపం కలిగించింది. తన కొరకు సిద్ధపరచుకొనిన సమాధిలో చిన్న మోషేను పాతిపెట్టించెను. చిన్నమోషే యొక్క భూస్థాపన కార్యక్రమమును హయ్యరు గారే స్వయముగా జరిపించినారు. అతని భూస్థాపన కార్యక్రమము అంత ఘనముగా జరుగుటను బట్టి కొందరు దేవుని మహిమ పరచారు. ఈ సంఘటన పిట్స్‌బర్గ్‌లోని సండేస్కూలు విద్యార్థులలో కొంత సంచలనము తెచ్చింది.

ఆంధ్రలో ఇద్దరు యువకులకు తర్ఫీదు నిచ్చి, సువార్త బోధకులుగా తయారు చేయు నిమిత్తమగు ఖర్చులకు గాను ఆ సండేస్కూలు విద్యార్థులు 50 డాలర్లను విరాళముగా హయ్యరు గారికి పంపించిరి. తత్ఫలితముగా జాన్, బర్నబాస్ అను ఇద్దరు యువకులకు సువార్తను బోధించుట కడు ఆసక్తికరమైన విషయమైనది. ప్రజలను ఆకట్టుకొన్నది కూడా స్వజనులు స్వజనులే కదా!

లూథరు ప్రశ్నోత్తరి అవసరమైనది కనుక ఆంగ్లము లో నున్న దానిని తెలుగులోనికి అనువదించాడు హయ్యరు. క్రీ.శ. 1851లో "లూథరు చిన్న ప్రశ్నోత్తరి"ని మద్రాసులో ముద్రించాడు. అట్టి సంతోష సమయములో కలెక్టరు స్టోక్స్ గారు గుంటూరు నుండి మద్రాసు బదిలీ అయ్యారు. అక్కడ నుండి 1856లో ఇంగ్లాండు వెళ్ళారు. అయినను తెలుగు ప్రాంతములోని సంఘాభివృద్ధికి సహాయ మందించుట మానలేదు. మిషనరీ బంగళాల కొరకు బూరివిరాళముల నందించాడు. వీరివలె ప్రభుత్వములోని క్రైస్తవ అధికారులు సంఘమునకు సేవచేసినచో సంఘానికి లోటే ఉండదు. ఆయన సేవలను గుర్తించిన అమెరికాలోని తల్లి సంఘము వారు ఆయనతో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుచు, ఆయన సలహాలను, సహకారములను పొందుతుండేవారు. ఎంత ఔదార్యము! "ఉపకారమును ధర్మమును చేయుట మరచి పోకుడి. అట్టి యాగములు దేవుని కిష్టమైనవి" (హెబ్రీ 13:16) అంటే యిదియే నేమో! వాల్టర్ గన్ గారి సేవ విస్తరించుచున్న కొలది ఆయన ఆరోగ్యము క్షీణించుచున్నది. తన కుమారుడు ఇంతకు ముందే ఆంధ్రలో మరణించాడు. మన్యపు జ్వరము ఆయనను నిలువునా కృంగదీసినది, వైద్యము విఫలమైనది. గన్‌గారు సేవ చేయు దినములు సంపూర్ణమైనవి (లూకా 1:23) కనుక 1851 జూలై 5న ప్రభువు పాద సన్నిధికి చేరాడు. ఆంధ్ర ఎవాంజెలికల్ లూథరన్ సంఘ చరిత్రలో ప్రభువు నందు నిద్రించిన మొదటి మిషనరీ వాల్టర్ గన్ దొరగారు. కట్టర్ స్నెడల్ అను మిషనరీ లు జ్యేష్ఠ సంతానము శ్రీమతి స్నెడల్ కూడ ఆంధ్రలోనే మరణించినది. తోటి మిషనరీలు మరణించుట చాలా బాధకరమైన విషయము. ఈ విషాద సంఘటనలకు మిషనరీ లు కృంగిపోక వారి పరిచర్యను కొనసాగిస్తూనే ఉన్నారు. వ్యాధులు, బాధలు, మరణములు సంభవించినను ప్రభువు వైపు చూచుచూ తమ ప్రాణములను సహితము అర్పించు టకు సిద్ధపడినారు, కాని భీరులై పారిపోలేదు. ఆ గురి వైపునకే పరుగెత్తుచుండిరి. ఇంతలో మరియొక సంఘటన జరిగినది. హయ్యరు గారు గుంటూరులో బాలికల కొరకు ఒక ప్రత్యేక పాఠశాలను స్థాపించినారు కదా! ఆ బడిలో చదువుతున్న "మంగ" అను హిందూ బాలిక క్రీస్తును అంగీకరించి, తనకు బాప్తీస్మం ఇవ్వమని హయ్యరు గారిని బలవంతం చేసింది. హయ్యరు గారు ఆమెకు "రూతు" అను పేరుపెట్టి బాప్తీస్మమిచ్చి (1853)పరిశుద్ధ సంస్కారము ను కూడ ఇచ్చారు. వెంటనే గ్రామములో అలజడి చెలరేగి నది. గ్రామస్తులు బంగళాను చుట్టుముట్టి గొడవ చేయ ప్రారంభించారు. ఇది ఒక సవాలు. అయితే హయ్యరు గారు నిగ్రహమును పాటించి, ముగ్గురు పెద్దలను పిలిచి, వారిని రూతుతో మాట్లాడించారు. రూతు వారితో తన ఇష్టాను సారముగానే క్రైస్తవురాలినైతినని, ఇందులో హయ్యరు గారి బలవంతము గాని, ప్రేరణ గాని లేదని తేల్చి చెప్పింది. గ్రామస్తుల శాంతించి వెళ్ళిపోయారు. కనుక క్రైస్తవ మతము నంగీకరించుట వ్యక్తిగత విశ్వాసముపై ఆధారపడినది. కానీ గ్రామస్తులలో కొందరు తమ 30 మంది పిల్లలను క్రైస్తవ బడికి పంపించుట మానివేశారు. అయినను రూతు (మంగ) స్నేహితులలో ముగ్గురు...... క్రిస్టీనె, మార్తె, లిడియాలు క్రీస్తును అంగీకరించి క్రైస్తవ మతమును స్వీకరించారు. హల్లెలూయ! 1856లో రూతు టీచరుగా నియమింప బడినది.

ఇండియాలోని లూథరన్ సినదు ఎన్నికలు 1853 జనవరి 30న గుంటూరులో జరిగినవి. ఆ ఎన్నికలలో హయ్యరు గారు అధ్యక్షునిగను, స్నైడరు గారు కార్యదర్శిగాను ఎన్నుకొనబడిరి. హయ్యరు గారికి బాధ్యతలు పెరిగినవి. అలయక సొలయక సేవ చేస్తూనే ఉన్నారు. ఇంతలో, అనగా 1855లో హయ్యరు గారిని గుంటూరు నుండి రాజమండ్రికి మిషనరీగా బదిలీ చేశారు.

**సశేషం**

**మీ జీవితానికో అద్భుతం అవసరమా?**

అలాగైతే గుంటూరు, కన్నావారు 4వ లైన్లోని ఎల్షద్దాయ్‌చర్చిలో

**ప్రతినెల రెండవ శనివారం రాత్రి 10గంటల నుండి ఉదయం 5 గంటల వరకు**

ప్రజలందరికీ **జరిగే సంపూర్ణరాత్రి ప్రార్థనారాధన** లో ఆహ్వానం

బంధుమిత్ర సమేతంగా పాల్గొని దైవాశీస్సులు పొందండి.

అంతర్జాతీయ సువార్తికులు, అద్భుతఘడియ T.V.కార్యక్రమ సందేశకులు (9 నిమిషాలు గుండె ఆగి మృతిచెంది యేసుప్రభుని కృపవలన సజీవులైన) **బిషప్ డా॥శాంతవర్ధన్ గారు** దైవ సందేశమిచ్చి ప్రతిఒక్కరికి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.

గమనిక: గుంటూరు, ఎల్షద్దాయ్‌చర్చిలో ప్రతి ఆదివారం ఆరాధన ఉదయం 11-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గం॥ల వరకు

ప్రతి మూడవ శనివారం సా॥ 6 గం॥ల నుండి రాత్రి 10గం॥ల వరకు విజయవాడ, ప్రభోధబుక్‌సెంటర్,C.S.i ఆడిటోరియంలో వీరిచే మహిమాన్వితసభ జరిగించబడును.

ప్రతి సోమవారం ఉదయం **గం. 6-30 ని.లకు "అద్భుతఘడియ"** T.V కార్యక్రమం '**శుభవార్త**' T.V ఛానల్లో వెలువడును.

అత్యవసరప్రార్థనాఅక్కరలకుఫోన్(0863)2354536,సెల్:09848113886

Email:santhavardhan@yahoo.com.

Web:www.goodnewsmessengers.org.in

**FOR FREE CORRESPONDENCE COURSES WRITE TODAY**

ABUNDANT LIFE STUDIES, P.O. BOX-318,
GUNTUR-522004 (CELL:9959952838)

Website:www.abundantlifestudies.org.in

**సమృద్ధి జీవం అధ్యయనాలు**

(ఇంగ్లీష్, తెలుగు భాషలలో)

ఉచిత కరస్పాండెన్స్ కోర్సుల నిమిత్తం నేడే మాకు వ్రాయండి.

మా అడ్రస్: అబండెంట్ లైఫ్ స్టడీస్, పోస్ట్‌బాక్స్-318, గుంటూరు-522004 (ఫోన్:9959952838)

**మీ వీడియో, ఆడియో అక్కరలకై సంప్రదించండి**

**జేకి డిజిటల్స్**

1/2 సూర్యటవర్స్(బెంజిసర్కిల్ వద్ద)
నారాచంద్రబాబునాయుడు కాలనీ
విజయవాడ-520010
(ఫోన్:9849819094)

**For your**
**VIDEO & AUDIO NEEDS VISIT**
**JAKIE DIGITALS,**
**VIJAYAWADA-520010**

# సువార్తలేని కరువు ప్రాంతములు

**10 గ్రామములకు ఒక్క సువార్తికుడు, సంఘకాపరి కూడా లేని సువార్త కరువు ప్రాంతముల విషయములో ఆత్మల భారము కలిగిన సువార్తికులు, సంఘకాపరులు, మిషన్ ఆర్గనైజేషన్స్ మమ్ములను సంప్రదించినచో పై ప్రాంతముల వివరములు తెలియజేసెదము.**



క్విజ్ **జనవరి నెల ప్రశ్నలు** **70**

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే
ఈ శీర్షిక ఉద్దేశ్యం.

## ప్రసంగి 1 నుండి - 6 వరకు

**1. కీర్తన కారుడైన సొలొమోను "గర్భఫలము యెహోవా ఇచ్చు బహుమానము" అన్నారు. కాని ప్రసంగి అయిన సొలోమోను చెప్పే "దేవుడు ఇచ్చు బహుమానము" ఏమి?**

**2. వ్యవసాయమునకు ప్రాముఖ్యమిచ్చిన వై.యస్.ఆర్. గారు ప్రసంగి అయిన సలోమోను మాట అనుసరించారు అని చాలామంది అంటారు. ఆ మాట ఏమిటి?**

### ఈ నెల పోషకులు :

**నవంబరు నెల 21 నుండి డిశెంబరు 20 వరకు మాకు చేరినవి.**

| | | |
|---|---|---|
| శ్రీ వై.యస్. ప్రకాశ్ రెడ్డి | పులివెందుల | 3000 |
| శ్రీమతి స్వతంత్ర కుమారి | రాజమండ్రి | 2000 |
| శ్రీ యడవల్లి ప్రసాదరావు | వరంగల్ | 2000 |
| శ్రీ సి.యల్.హెచ్. బెన్నీసన్ | బెంగుళూరు | 1500 |
| బిషప్.డా॥ఎమ్.ఎస్.శాంతవర్ధన్ | గుంటూరు | 1000 |
| డా॥ పిక్కిలి హుస్సేనయ్య | బేస్తవారిపేట | 1000 |
| అపో॥ ఎబినేజర్ | హైదరాబాదు | 500 |
| రెవ. కె. స్రామ్రాట్ | ఒంగోలు | 500 |
| శ్రీ విల్సన్ సామ్యేల్ | నెల్లూరు | 500 |
| శ్రీ హరకుమార్ | నెల్లూరు | 500 |
| శ్రీ గుణ్ణం ఆశీర్వాదము | కావలి | 500 |
| శ్రీమతి డి. నయోమి | తెనాలి | 500 |
| రెవ.డి. సామ్యూల్ లాన్స్‌లేట్ | నాగంభోట్లపాలెం | 500 |
| బ్రదర్. యోహాను | తెనాలి | 500 |
| శ్రీమతి చీలి అమ్మాజీయమ్మ | ఒంగోలు | 500 |
| శ్రీ జయప్రభు ఉప్పల్ | హైదరాబాదు | 500 |
| శ్రీమతి కనికరమ్మ | కోలవెన్ను | 300 |
| శ్రీమతి శారా అబ్రాహాం | కాకినాడ | 300 |
| శ్రీమతి వేదమణి | చీమకుర్తి | 300 |
| శ్రీమతి అరుణ | చెన్నై | 300 |
| శ్రీమతి దేవకరుణమ్మ | చీమకుర్తి | 300 |
| ప్రసన్న భారతి | ఒంగోలు | 200 |
| శ్రీ టెంటు శేఖర్ | విజయవాడ | 200 |
| శ్రీమతి యమ్.చంద్రకళ బోయోజు | ఒంగోలు | 200 |
| శ్రీ జంగాల ఆనందం | ఒంగోలు | 200 |
| శ్రీమతి కూచిపూడి సౌభాగ్యం | ఒంగోలు | 200 |
| శ్రీ లిల్లీ సుందరం | ఒంగోలు | 200 |
| శ్రీ పి.వి. రెడ్డి | ఒంగోలు | 200 |
| శ్రీమతి విక్టోరియా | విశాఖపట్నం | 200 |
| శ్రీ పాండురంగారావు | నెల్లూరు | 200 |

**డిశెంబరు నెల ప్రశ్నలకు జవాబులు:**

**1. (ఎ) ఏ తండ్రికి అధిక సంతోషము కలుగును?**
**(బి) ఏ తండ్రికి అపకీర్తి వచ్చును?**

**జవాబు** : (ఎ) నీతిమంతుని తండ్రికి అధిక సంతోషము కలుగును. **(సామెతలు 23:24)**

**(బి)** తుంటరుల సహవాసము చేయువాడు తన తండ్రికి అపకీర్తి తెచ్చును. **(సామెతలు 28:7)**

**2. "ఇంట గెలిచి రచ్చగెలువు" అనునది మన సామెత. కాని సొలోమోను సామెత "రచ్చ గెలిచి ఇంట గెలువు" అనునది ఎక్కడ చెప్పబడిందో కనిపెట్టండి?**

**జవాబు** : బయట నీ పని చక్క పెట్టుకొనుము ముందుగా పొలములో దాని సిద్ధపరచుము తరువాత ఇల్లు కట్టుకొన వచ్చును. **(సామెతలు 24:27)**

**జవాబులు ప్రతి నెల 15 తేది లోపల మాకు చేరవలయును.**

**జవాబులు ప్రయత్నించిన వారు :**

**శ్రీమతి జి. అన్నమ్మదానియేలు (నరసరావుపేట)**
**శ్రీమతి శాంతాగ్రేస్ (మచిలీపట్నం)**
**పాల్వాయి ధర్మేష్ (కె. సముద్రం)**
**శ్రీమతి పి.యమ్. సుశీల రాజారావు (నరసరావు పేట)**
**సి.హెచ్. సంపూర్ణ సాల్మన్ (నరసరావు పేట)**
**లాజరస్ (నిడదవోలు)**
**డి. అబ్రాహాం శామ్యూల్‌శర్మ (నిడుబ్రోలు)**
**బి. ఆంధ్ర (నిడదవోలు)**
**టి. క్రిష్టియానమ్మ (నందికొట్కూరు)**

# విశ్వాసంలో మరో మెట్టు



ఆయన చేతిలో గిద్దలూరు మీటింగ్ కార్యక్రమము పత్రిక ఉన్నది. ఆయన దాన్ని పరిశీలిస్తూ ఉన్నారు.

సామ్యేలు హుస్సేనయ్యగారి వద్ద సెలవు తీసుకొని ఇంటిలో నుండి బయటకు వస్తే, డాక్టరుగారి కారు బయట ఉన్నది. ప్రక్కనే డ్రైవర్ ఉన్నాడు. డాక్టరుగారు ఎక్కడికైనా వెళ్తున్నారా? అని ఆ డ్రైవర్‌ని అడిగాడు సామ్యేలు.

లేదు, ఎవరో సామ్యేలుగారిని గిద్దలూరు తీసుకొని వెళ్ళమన్నారు అని చెప్పాడు డ్రైవర్.

నేనే సామ్యేలు అన్నాడు.

అయితే కూర్చోండి. మీ మీటింగ్ అయిపోయి, మరలా మీరు ఇక్కడికి వచ్చేవరకు మీ దగ్గరే ఉండమన్నారు అని సామ్యేలుతో చెప్పాడు డ్రైవరు. సామ్యేలు ఒకప్పుడు హుస్సేనయ్య గారి డ్రైవరు అని ఆ డ్రైవర్‌కి తెలియదు. ఇప్పుడు డాక్టర్‌గారి కారులో గిద్దలూరు మీటింగ్‌కి వెళ్ళా లంటే, పెట్రోలు కావాలి కదా! సామ్యేలు దగ్గర డబ్బులు లేవు. కారులో తన కుమారుడితో కూర్చొని, మనసులో దేవుని ప్రార్థిస్తుండగానే హుస్సేనయ్య గారు బయటకి వచ్చి, డ్రైవర్ చేతిలో మూడు వందలు పెట్టి పెట్రోలు కొట్టించు అన్నాడు.

గిద్దలూరు వెళ్ళిన తర్వాత అక్కడ ఓ లాడ్జిలో సామ్యేలు కొరకు రూమ్ ఏర్పాటు చేశారని చెప్పారు. ఆ లాడ్జి గదిలో అప్పటికే స్వర్ణదీపిక సంపాదక అధినేత శ్రీ శివాజిరాజు గారు ఉన్నారు. ఆయనతో సామ్యేలుకు పూర్వ పరిచయము ఉన్నది. అయినా ఒకే లాడ్జి రూములో కలసి ఉన్నందున శివాజీరాజుగారితో ఎక్కువ పరిచయము కలిగింది. సాధారణంగా క్రైస్తవులు దేవిడ్ రాజు, సొలోమోను రాజు అని పేర్లు పెట్టుకుంటారు. అది కాకపోయినా నిజ క్రైస్తవుడు రాజులైన యాజన్ సమూహములో ఒకడు కదా! అదే రీతిలో శివాజిరాజు గారు ఒకరు అనుకొనిన సామ్యేలుకి శివాజిరాజు గారు కన్వర్టడ్ క్రిష్టియన్ అని, రాజుల వంశము నకు చెందినవాడని తెలుసుకొనిన సామ్యేలు అక్కడే వారి సాక్ష్యమును హన్నాకృప కొరకు వ్రాసుకున్నాడు.

సెయింట్ పాల్స్ విద్యాసంస్థల అధినేత శ్రీ గోన ఆశీర్వాదము గారితో మొదలు శ్రీ జడ్.పి.దేవదానం (కర్నూలు నాటి ఆల్ ఇండియా క్రిష్టియన్ కౌన్సిల్ కోశాధికారి) గారి సామ్యేలును మొదటిసారిగా "అపూర్వ యానం" మేరకు పుస్తక ఆవిష్కరణకు విచ్చేసినవారందరు సామ్యేలు సొంత కారున్న రచయితగా భావించారు. తర్వాత కాలంలో సామ్యేలు మారుతికారు కొనుక్కోవటానికి కూడా డాక్టరు హుస్సేనయ్య గారు కొంత సహాయం చేసారు.

ఆ మీటింగ్‌లోనే డా. కొండెపోగు దేవసహాయం గారిని కలుసుకున్నాడు.

1966లో వారిని (ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరుగాను స్టాఫ్ రీటరు ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్) చూసి నప్పుడు ఆయనను సామ్యేలుకు పరిచయము చేసిన వ్యక్తి దేవసహాయంగారు కాదు, ఆయన పేరు నిజాయితీ పరుడు అన్నాడు.

ఆయన ... యమ్.ఎ.బి.యిడి. లీడరు అనే డిగ్రీలన్నిటి కన్నా "నిజాయితీపరుడు" అన్న డిగ్రీ గొప్పది కదా! అన్నాడు సామ్యేలు. అందునా ఒక అన్యుడు ఓ క్రైస్తవ గవర్నమెంటు ఉద్యోగికి ఇచ్చిన డిగ్రీ గొప్పది కదా! అనుకున్నాడు సామ్యేలు. పూర్వం పులుకూరి అబ్రాహాము గారిని ఆ డిగ్రీతో పిలిచేవారు అని మనస్సులో అనుకున్నాడు సామ్యేలు.

సాయంకాలం కారులో బేస్తవారిపేటలో డాక్టరు హుస్సేనయ్యగారి ఇంటికి వచ్చినప్పుడు – గిద్దలూరు మీటింగ్ విషయం సామ్యేలు, కుమారుడు నతనయేలును అడిగి తెలుసుకున్నాడు. హుస్సేనయ్య గారి కండ్లలోని ఆనందం, అంటే సామ్యేలుకు జరిగిన సన్మానం విషయంలో ఆయన చూపించిన సంతోషం చూసి సామ్యేలు హృదయంలో ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకున్నాడు.

▪ ▪ ▪

బెంగుళూరులో సేవ చేస్తున్న తమ్ముడు వారు కట్టబోయే చర్చికి పునాది వేయటానికి ఒంగోలులోని

సామ్యేలు పెద్ద తమ్ముడు రెవ.డాక్టర్. జోసఫ్ గారిని బెంగుళూరుకి ఆహ్వానిస్తూ, పెద్ద అన్న అయిన సామ్యేలును కూడా ఆహ్వానించాడు. కాని అంత దూరం కారులో ప్రయాణానికి అంత ఇష్టపడకపోయినా తమ్ముడు జోసఫ్ పిలుపు మేరకు కారులో కూర్చున్నాడు. కారులో చాల స్థలమున్నది కనుక సామ్యేలు భార్య సావిత్రిని కూడా రమ్మన్నాడు.

బెంగుళూరు చేరిన తర్వాత అక్కడ తమ్ముడు విజయచంద్ర గారింట్లో ఆరు పెద్ద వెదురు బుట్టలనిండా పూవ్వులు పెట్టి ఉన్నాయి. బయట ఆహ్వాన ఫ్లెక్సులో ఆ నియోజక వర్గానికి సంబంధించిన శాసన సభ్యుని ఫోటో వెల్‌కమ్ బోర్డు ఉన్నది. అవన్నీ చూసి సామ్యేలు మనసులో బాధపడ్డాడు. రాజకీయ నాయకులను ఎందుకు ఆహ్వా నించాలి? వారిని మెప్పించటానికి ఇన్ని గులాబీలు, రకరకాల పూల దండలకు ఎందుకు ఇంత డబ్బు ఖర్చు పెడుతున్నాడు? అని మనసులో బాధపడ్డాడు.

ఇంటి దగ్గర నుండి సమావేశము జరిగే చోటికి వెళ్ళినప్పుడు స్టేజి మీద మైకు వద్ద సోఫియా అనే యవ్వన స్థురాలు, చాల కమాండింగ్ వాయిస్‌తో పని చేయిస్తుంది. ఆమెను చూచినప్పుడు సామ్యేలు చాల సంతోషించాడు. క్రైస్తవ సమాజములో ఇటువంటి వారు అనవసరము అనుకున్నాడు.

అక్కడ వేసిన స్టేజి చాల పెద్దది. ఎత్తుగా ఉన్నది. బెంగుళూరుకు సంబంధించిన పురప్రముఖులు, క్రైస్తవులు, క్రైస్తవేతరులు కూడా ఆహ్వానితులు. స్టేజి మీద అయిదుగురు సామ్యేలు, తమ్ముడు జోసఫ్ కాక స్థానికులు ముగ్గురు. అందరు స్టేజి క్రిందకు దిగివచ్చి ప్రార్ధన చేసి చర్చికొరకు పునాది రాయి తీసి మరలా స్టేజి మీద కూర్చున్నారు.

ఓ పెద్ద సింహాసనము వంటి కుర్చీ తీసుకొని వచ్చి సామ్యేలు ముందర స్టేజిమీద పెట్టారు. ఇది ఎందుకు? అని అడిగాడు సామ్యేలు. తన తమ్ముడు జోసఫ్ 'సన్మాన మంట' అన్నాడు. ఇంతకుముందు తమ్ముడు జోషికి కొన్ని చోట్ల సన్మానము చెయ్యటం సామ్యేలు చూసాడు. కనుక ఇప్పుడు ఇక్కడ జోషికి సన్మానము చేస్తారేమో అనుకొని, మంచిదే కదా ! అన్నాడు.

మైకులో శ్రీమతి సోఫియా రావు గొంతు వినబడు తుంది. అకస్మత్తుగా ఇప్పుడు ప్రముఖ్య క్రైస్తవ నవలా రచయిత కొడవటికంటి గారికి పౌర సన్మానము జరుగు తుంది అని విన్నాడు సామ్యేలు.

అయితే మొదట అంతగా గమనించలేదు. తర్వాత అర్ధమైన తర్వాత అక్కడ నుండి లేచి వెళ్ళిపోవాలని చుట్టు చూసాడు. వెనుక వైపు దిగాలంటే దూకలేనంత ఎత్తులో తను ఉన్నాడు. ముందునుండి దిగటం అసాధ్యం తనను వదలరు. సన్మానాలు, డాక్టరేట్‌లు, పూలదండలు వేయించు కోవటం అంటే సామ్యేలుకు అసహ్యం అనిపిస్తుంది. అసలు స్టేజి మీద కూర్చోవటం కూడ ఇష్టం లేదు. ఎక్కడయినా, ఎవరైనా వాక్యము చెప్పటానికి పిలిస్తే, స్టేజి ఎదురుగా కాని, ప్రక్కన కాని క్రింద కుర్చీ వేయించుకొని వాక్యము చెప్పటానికి మాత్రం పైకి వెళ్ళేవాడు. అల్లాంటిది అంత పెద్ద సంహాసనం లాంటి కుర్చీలో కూర్చోవాలా? తప్పించుకొని ఇక్కడ నుండి వెళ్ళిపోవలంటే వీలుపడటంలేదు.

ఈ లోపల పూలదండలు, బట్టలు వచ్చాయి. విడయవాడనుండి వచ్చిన "బాబు" ఫోటో గ్రాఫర్ కెమెరా మెరుస్తూనే ఉంది. సామ్యేలు తల మునిగిపోయేటంత దండలు అడుగున ఉన్న దండలోని భారమైన దారం సామ్యేలు మెడమీద కోస్తున్నట్లుగా నొప్పి, కొన్ని దండలు ప్రక్కకి తీద్దామంటే ప్రక్కనున్న మంజుల (విజ్జి భార్య) ఒప్పుకోలేదు. అంతే ఒకటే గొంతు – ఆ గొంతు కూడా సోఫియా గొంతు మైకులో రన్నింగ్ కామెంటరీ చేస్తూనే ఉంది.

దాదాపు అరగంట జరిగిన ఈ కార్యక్రమము ముగిసిన తర్వాత సామ్యేలు ఏదో తప్పుచేసినవానిగా "భావనకు" గురయ్యాడు. ఆ మాట ఆయన భార్య సావిత్రితో అంటే, దేవుని కార్యాలు అన్ని మీ ఇష్టం వచ్చినట్లుగా జరగవు కదండి. ఇది దేవుని చిత్తం కాదని మీరెలా అంటారు? అన్నది. అలా మొదలైన సామ్యేలు సన్మానాల కార్య క్రమములు సంవత్సరం వెంబడి సంవత్సంర గడిచేటప్పటికి మొదట వ్రేళ్ళ మీద లెక్కించినవి – చేతి వ్రేళ్ళు సరిపోనందు వలన లెక్కించటం మానివేశాడు.

**(సశేషం)**

# ప్రభువు చేసిన ఆశ్చర్యకార్యాలు

**శ్రీమతి రత్నకుమారి, కరీంనగర్**

దేవుని నామానికి స్తోత్రం! పరిచర్యలో కొనసాగ డానికి దేవుడు తన కృపను అనుగ్రహించాడు. యథావిధి గానే సేవ చేయాలని అనుకున్నాము. అల్లరి జరిగిన మూడు రోజులకు ఆదివారం వచ్చింది. ప్రార్థన జరిపించాలా, వద్దా అని ఆలోచించాము. పిరికితనము సేవకు అడ్డం అని తలంచాము. ఆ పిరికితనము తీసేసుకొని ధైర్యంగా ప్రార్థన జరిపించాము. రాత్రి ప్రార్థనలు కూడ జరిపించాము. అంతా యేసయ్య దగ్గర ఉండి జరిపిస్తున్నాడు అనిపించింది. మించిన బలవంతుల చేతి నుండి రక్షించిన ప్రభువునికి స్తోత్రం.

అయితే ప్రార్థనకు వచ్చి విశ్వాసుల ద్వారా కొన్ని శోధనలు వచ్చేవి. ఇద్దరు స్త్రీలు అక్క చెల్లెళ్ళు. అక్కపేరు నర్సవ్వ, చెల్లి పేరు. రాజవ్వ వీరు 2007 సంIIలో మా దగ్గరకు తీసుకొని రాబడ్డారు. ఆ రోజు సాయంత్రం 7.30గంII ప్రార్థనలో వాళ్ళు ఇంక కొంతమంది స్త్రీలు వచ్చి కూర్చున్నారు. వాక్యం చెబుతుండగా, రాజవ్వకు యేసుక్రీస్తుని తిట్టే దురాత్మ ఉన్నది. ఆ దురాత్మ ఆమెలో నుండి తిడుతూ, ఏడుస్తుంది. నేను వాక్యం చెప్పడం ఆపి ఆ దురాత్మను యేసునామంలో గద్దిస్తు ప్రార్థించగా ఆ దురాత్మ ఆమెను విడిచి వెళ్ళింది. అప్పటి నుండి వాళ్ళు రోజు సాయంత్రం ప్రార్థనకు రావడం మొదలు పెట్టారు.

వాళ్ళు అక్కచెల్లెళ్ళు వచ్చేవాళ్ళు. అక్క నర్సవ్వ బలహీనంగా ఉండేది. ఎప్పుడు జ్వరం అని, తలనొప్పి అని అంటుండేది. కొన్ని కొన్ని రోజులు ప్రార్థనకు వచ్చేది కాదు. ఎందుకంటే మంత్రాలను ఆశ్రయించేది. రాజవ్వ మాత్రం అలా చేసేది కాదు.

నర్సవ్వ యేసయ్య దగ్గరకు పోతే నాకు బాగు కాలేదు అని అందరికి చెప్పింది. కాబట్టి ఆమె గురించి ఆలోచించకుండా ప్రార్థించేదాన్ని. కొన్ని నెలలు గడిచిన తరువాత వాళ్ళు చెల్లెలు రాజవ్వ, రాజవ్వ అమ్మ నడవలేని నర్సవ్వను పట్టుకొని మా ఇంటికి తీసుకొనివచ్చారు. ఆమె ఆమె పరిస్థితి ఏందో మాకు అర్థంకాలేదు. ఆమె చాలా బలహీనంగా ఉండబట్టి ఎముకల గూడులా ఉంది. ఆమె బ్రతకదు అని ఎవ్వరైన చెప్పగలరు. నేను మీరు ఈమెను ఎందుకు తీసుకొనివచ్చారు? యేసయ్య దగ్గర బాగుకాలేదని మాంత్రికులను ఆశ్రయించింది కదా! ఇక్కడ ఏమి పని? ఇక్కడ చనిపోతే నేను మందులు వాడొద్దు అని అన్నానని నలుగురితో చెప్పి నన్ను బాధపెట్టడానికి వచ్చారా? చనిపోతే నా మీదకు నింద తెస్తారా? అన్నాను. వాళ్ళు సి.యస్.ఐ. చర్చికి వెళ్ళతారు. కావున మీరు మీ పాస్టర్‌తో ప్రార్థించు కోండి అన్నాను.

అయితే కాదమ్మ! రాత్రి కలలో నువ్వు, నీ సండే స్కూల్ పిల్లలు, నీ భర్త నా దగ్గరకొచ్చి ప్రార్థించారు. ఆ సమయంలో యేసయ్య నన్ను ముట్టినట్లు కల వచ్చింది అని చెప్పింది నర్సవ్వ.

వాళ్ళ అమ్మ ఏడుస్తు అమ్మ! నా కూతురు ఎనిమిది రోజుల్లో చనిపోతుందంట. ఆమెకు ఏదో జబ్బు అంట, అని చెబుతూ నాకు ఒకచీటి చూపింది. అది డిచ్‌పల్లిలో పరిక్షచేసి ఇచ్చిన మెడికల్ చీటి. అందులో ఆమెకు హెచ్.ఐ.వి. అని ఉంది.

అది చూసిన నాకు ఆశ్యర్యం వేసింది. యేసు ఆమెను ముట్టాడు కాబట్టి ఆమె చనిపోదు అని నా నోట్లో నుండి ఆ మాట వచ్చింది. అమ్మ నువ్వు చనిపోవు యేసు నిన్న నేడు ఏకరీతిగా ఉన్నాడు. ఆయన నిన్ను స్వస్థపరిచాడు. అంటుండగా అక్కడ చుట్టు ప్రక్కలవాళ్ళు చోద్యం చూస్తున్నారు. ఎగతాళిగా నవ్వుకున్నారు. ఆమెను మరుసటి రోజు కరీంనగర్‌లో హాస్పిటల్ చేర్పించారు.

ఆమె హాస్పిటల్‌కి వెళ్ళిన దగ్గర నుండి నేను, నా భార్త రోషంగా ప్రార్థించాము. ఎందుకంటే చుట్టుప్రక్కల వాళ్ళు యేసయ్య శక్తి తెలుసుకోవాలి అని ప్రార్థిస్తున్నాము. దేవునికి స్తోత్రం. ఆమె వచ్చినప్పుడు 80కేజిల మనిషిలాగా వచ్చింది. కాని మా దగ్గరకు రాలేదు వాళ్ళు ఎవ్వరు రాలేదు.

సి.యస్.ఐ. సంఘములో సాక్ష్యం చెప్పిందంట. ఈ సంఘకాపరి ప్రార్థించారు కాబట్టి నాకు యేసయ్య బాగు

చేశాడు అని చెప్పిందంట.

ఆ మాట నా చెవినబడగా నా హృదయం బ్రద్దలైంది. కృంగిపోయాను, మళ్ళీ ప్రభువు బలపరిచాడు. ఆమె మమ్ములను పొగడాలని ఆమెకోసం ప్రార్థించలేదు కదా! యేసయ్య మహిమ నొందాలని ప్రార్థించాము. ఇప్పుడు యేసయ్య అంటే ఈ వాడ అందరికి తెలిసింది కదా! అని మమ్ములను మేము బలపరచుకున్నాము.

కొన్ని రోజుల తరువాత వాళ్ళు మమ్ములను రమ్మని మాకు కబురు చేశారు. రాజవ్వకు సాతాను శోధన మళ్ళీ మొదలై ఆమెను విపరీతంగా పీడిస్తున్నందున మమ్ములను పిలిచారు. ప్రభువును బట్టి వాళ్ళ దగ్గరకు వెళ్ళాను. ప్రార్థించాను, మళ్ళీ రాత్రి ప్రార్ధనలకు రావడం మొదలు పెట్టారు.

అలా చాలా మంది ప్రార్ధనకు వచ్చి ఆత్మీయ మేలులు, శారీరక స్వస్థతలు పొందడానికి ప్రభువు కృప చూపించాడు.

ఇలా ఎంతో మంది వచ్చి, మేలులు పొంది మమ్ములను ఎంతో బాధపెట్టిన వాళ్ళు ఉన్నారు. అయినా యేసుప్రభువు పొందిన బాధల ముందు శ్రమల ముందు ఇవి ఎన్నదగినవి కాదు.

ఈ లోపు బ్యాంక్ డబ్బు తీసుకొని ఆ భూమి కొన్నాము. ఇంకా కొంత డబ్బుకావాలి ఎలా? భూమి కొన్న కాగితాలు పెడితే హౌసింగ్ లోన్ వచ్చింది. కాబట్టి భూమి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే ఇంకా 50,000వేలు కావాలి ఎలా? ప్రార్థిస్తున్నాము. నా భర్త కుటుంబానికి పరిచయం ఉన్న ఒక ధనవంతుడు మాకు, ఆ స్థలం యజమానికి మధ్యవర్తిగా ఉండి డబ్బుకట్టుకుండానే రిజిస్ట్రేషన్ చేపించాడు. హల్లెలూయ! దేవునికి స్తోత్రం!

బ్యాంక్ లోన్‌కి అవసరమయిన కాగితాల కోసం ఎంతో కష్టపడాలి. కాని ఆ కష్టంలో ప్రభువు నా ప్రక్కన ఉన్నాడు అనిపించేలా నా పనులు జరిగేవి. బ్యాంక్ లోన్‌కు అవసరమైన కాగితాలన్ని సకాలంలోనే నా చేతికి వచ్చేలా ప్రభువు నాకు సహాయకారిగా తన దూతను నాతో ఉండి చేపించినట్లు అనిపించేది. ఎలాగైన సరే, ప్రభువు ఆఖరికి మాకు భూమి, అందులో కట్టుకోవడానికి డబ్బు ఏర్పాటు చేశాడు దేవునికి స్తోత్రం! **సమాప్తం**

# నడచి వచ్చింది క్రిస్మసమ్మ

**సహజకవి, డా.ఎన్. జయకుమార్‌రావు విశాఖపట్నం**

ఎందుకమ్మ పండుగమ్మా
మళ్ళీ ఎందుకొచ్చావమ్మా
ఎవర్ని ఉద్ధరిద్దామని
రెండు వేల సంవత్సరాలుగా
నడిచి నడిచి నీనడ్డి విరిగి ఉండాలి
ముక్కుతూ మూల్గుతూ
ముని ముని ముని ముని
మనుమడి పెళ్ళికొచ్చినట్లు
అంతదూరం నుండి ఇంతదూరం వరకు
ఎందుకాశ్రమ నీకు
ఏమి ఆశించి వస్తున్నావో తెలియదు
నువ్వొచ్చావని, నడిచొచ్చావని
ఎవరైనా, ఒకరైనా పులకిస్తారా! పలకరిస్తారా!
ఎవరి కొత్తబట్టల్లో వారు
ఎవరి వరి పొలాలులో వారు
ఎవరి ఫలసాయంలో వారు
ఎవరి పలావులో వారు
నిన్నెవరు పట్టించుకుంటారమ్మ
మీ కోసం దేవుణ్ణి తెచ్చానంటావు
మృత్యుంజయుడిగా ఆయన్ని చేశానంటావు
ఎవరూ పట్టించుకోరు నిన్ను
సువార్తమ్మా నీకు
సుస్తీ చేసిందని విన్నాం
కఱ్ఱ పట్టుకొని ముక్కుతూ మూల్గుతూ
ప్రతి యేటా పండగ సందడికి
కుంటుకుంటూ వచ్చిపోతుంటావు
మా మనుష్యులు మారరు
చేరరు నీ దరికి
బాలయేసుడు మరల
ఱేడై వచ్చువరకు

# రెవ. జాన్ డూస్మన్

**శ్రీ కిన్నెర రూబేన్**

క్రీ.శ. 1895లో క్లౌ దొరగారి ఆహ్వానం మేరకు ఇండియాకు వచ్చిన 25 మంది మిషనెరీలలో రెవ. జాన్ డూస్మన్ ఒకడు. ఆయన గురజాలకు మిషనెరీగా నియమింప బడ్డారు. ఆయన పల్నాడు ప్రాంతమంతా తిరిగి లూథరన్ మిషన్ లేని గ్రామల్లో సువార్తను ప్రకటించాడు. మాచర్ల గురజాల, పిడగురాళ్ళ పల్నాడు ప్రాంతంగా పరిగణింప బడేవి. ఈ ప్రాంతానికి ప్రథమ మిషనెరీగా వచ్చిన జాన్ డూస్మన్ చాలమంది విగ్రహారాధికులను క్రైస్తవులుగా మార్చాడు. ఈయన అన్ని కులాలవారికి క్రీస్తు సువార్తను ప్రకటించాడు. ముఖ్యంగా శూద్ర, యానాది, ఎరుకల, బుడబుక్కల వంటి సంకరజాతుల వారిని రక్షణ మార్గంలోకి నడిపించాడు. ఈయన వినుకొండకు ఇన్‌చార్జి మిషనెరీగా ఉన్నాడు. ఈయన కాలంలోనే వినుకొండలో పెద్ద దేవాలయం నిర్మింపబడింది.

డూస్మన్ దొర గురజాలనుండి వినుకొండకు సైకిలుపై ప్రయాణించేవాడు. అలా ప్రయాణం చేసే దొరను ప్రజలు వింతగా చూసేవారు. దొర అందరిని పేర్లు పెట్టి ప్రేమగా పిలిచేవారు. సంఘాల్లో ఉజ్జీవ సభలు జరిగించే వాడు. ఒకసారి డూస్మన్ దొర సైకిలుపై వినుకొండ వెళ్తున్నాడు. దారిలో నాయకురాలి కనుమ దగ్గర దోపిడి దొంగలు ఆయనను అడ్డగించారు. దొర సైకిలు దిగి వారితో ఇలా అన్నాడు. అయ్యలారా! నా దగ్గర డబ్బు ఉన్నది. అది దేవుని (సేవకై ఉపయోగించే) డబ్బు. అయినా దానిని మీకు ఇస్తాను. ముందు ప్రార్థన చేసి, తర్వాత ఇస్తాను. మీరంతా కండ్లు మూసుకొనుడి అని చెప్పి దేవున్ని ప్రార్థించాడు. ప్రార్థన అయిపోయిన తరువాత దొర దొంగలను పిలిచాడు. ఎంత సేపు పిలిచినా వాళ్ళు లేవలేదు. అందరు మైకం కమ్మిన వారి వలె పడిపోయారు. దొర వెళ్ళిపోయిన తర్వాత 20-30 నిమిషాలకు దొంగలు మేల్కొన్నారు. అందరు ఆశ్చర్య పోయారు. ఈయన నిజంగా దేవుని మనిషి. మన అదృష్టం బాగుండి మైకంలో పడిపోయాము. లేకుంటే చచ్చిపోయే వాళ్ళమే అని అనుకున్నారు. ఆ తర్వాత వాళ్ళు మరెప్పుడూ దొరగారి జోలికి పోలేదు.

డూస్మన్ దొర దొంగలుగా జీవించే ఎరుగుల వారి జీవితాలు మార్చడానికి (రెవ. బాడెన్‌తో కలసి) ఎంతో కృషి చేశాడు. బిట్రగుంట దగ్గర కప్పురాలతిప్ప గ్రామంలో వారికి పునరావాసం ఏర్పాటు చేశాడు. తర్వాత అక్కడి వారిలో చాలమంది దొంగతనాలు మానివేసి, బాగా చదువుకొని, మంచి వృత్తులలో, మంచి ఉద్యోగాలలో స్థిరపడ్డారు. డూస్మన్ మొదటి భార్య 1915లో గుంటూరులో, రెండవ భార్య 1922లో అమెరికాలో చనిపోయింది. అయినా ఆయన నిరాశ పడక, బెదరక 1939 వరకు వినుకొండ మిషనరీగా పని చేశారు. ఆయనకు భారతదేశ వాతావరణం సరిగా లేదు. ఆరోగ్యం క్షీణింపసాగింది. ఆయన అమెరికా వెళ్ళి అక్కడ ప్రభువు సన్నిధికి చేరాడు. గురజాల ప్రాంతపు మిషనెరీలను గురించి బి. ఏలియా గారు వ్రాసిన పద్యము:-

**ప్రార్థనా బలముతో పాలించె మాన్ను**
**జాన్ దూస్మను దొర గురజాల పురిని.**
**తెలుగు బైబిలు కర్త థేమణి షంగ్రీన్**
**ప్రశస్తి గాంచె గురజాల పురిని.**
**ప్రేమామృతమును పంచి పెట్టెను మారో**
**మిస్సమ్మ గారె గురజాల పురిని.**

**ప్రసంగములు పత్రికలో ప్రచురణ కొరకు పంపవద్దు**

# బైబిల్ నందు తల్లిదండ్రుల గురించి బిడ్డలకు ఇవ్వబడిన ఆజ్ఞలు, హెచ్చరికలు

శ్రీమతి ఆలూరి నిర్మలా మాత్యూస్

1. తల్లిదండ్రులను ఘనపరచుమనియు తండ్రినైనను, తల్లినైనను దూషించువాడు తప్పక మరణము పొందవలెననియు దేవుడు సెలవిచ్చెను. **(మత్తయి 15:4)**

2. నీవు దీర్ఘాయుష్మంతుడవగునట్లు నీ తండ్రిని, నీ తల్లిని సన్మానించుము. (10 ఆజ్ఞలలో 5వ ఆజ్ఞ) **(నిర్గ 20:12, ద్వితి 5:16).**

3. మీలో ప్రతివాడు తన తల్లికి, తన తండ్రికి భయపడవలెను. **(లేవీ 19:3)**

4. మీరు మీ తండ్రియైన యెహోనాదాబు ఆజ్ఞకు విధేయులైనందున నా సన్నిధిలో నిలుచుటకు యెహోనాదాబు సంతతి వాడు ఎన్నడు నుండక మానడు. **(యిర్మీయా 35:18,19)**

5. నీ తల్లిదండ్రులను సన్మానించుము. **(మత్తయి 19:18)**

6. నీ తల్లిదండ్రులను ఘనపరచవలెననియు, తండ్రినైనను, తల్లినైనను దూషించువానికి మరణశిక్ష విధింపవలెననియు మోషే చెప్పెను గదా! **(మార్కు 7:10)**

7. నీ తండ్రిని, నీ తల్లిని సన్మానింపుము అప్పుడు నీవు భూమి మీద దీర్ఘాయుష్మంతుడవగుదువు. ఇది వాగ్ధానముతో కూడిన ఆజ్ఞలలో మొదటిది. **(ఎఫెసి 6:2)**

8. తన తండ్రినైనను, తల్లినైనను శపించువాడు నిశ్చయముగా మరణశిక్ష నొందును. **(నిర్గమ 21:17)**

9. తన తండ్రినైనను, తన తల్లినైనను నిర్లక్ష్యము చేయువాడు శాపగ్రస్థుడని చెప్పగా ప్రజలందరు ఆమేన్! అనవలెను. **(ద్వితి 27:16)**

10. తన తండ్రినైనను, తల్లినైనను దూషించువాని దీపము కారు చీకటిలో ఆరిపోవును. **(సామెతలు 20:20)**

11. నిన్ను కనిన నీ తండ్రి ఉపదేశము అంగీకరించుము. నీ తల్లి ముదిమియందు ఆమెను నిర్లక్ష్యము చేయకుము. **(సామెతలు 20:20)**

12. నీ తల్లిదండ్రులను నీవు సంతోషపెట్టవలెను. నిన్ను కనిన తల్లిని ఆనందపరచవలెను. **(సామెతలు 23:22)**

13. తండ్రిని అపహసించి, తల్లి మాట విననొల్లని వాని కన్ను లోయకాకులు పీకును. పక్షిరాజు పిల్లలు దాని తినును. **(సామెతలు 30:17)**

14. ఎవడు తన తండ్రినైనను, తల్లినైనను దూషించునో వానికి మరణశిక్ష విధింపవలెను. వాడు తన తండ్రినో, తల్లినో దూషించెను గనుక తన శిక్షకు తానే కారకుడు. (లేవి 20:9)

15. తండ్రికి కీడుచేసి, తల్లిని తరిమివేయువాడు అవమానమును, అపకీర్తిని కలుగజేయువాడు. (సామెతలు 19:26)

16. నీ తండ్రి ఉపదేశమును ఆలకింపుము. నీ తల్లి చెప్పు బోధను త్రోసివేయకుము. అవి నీ తలకు సొగసైన మాలికయు నీ కంఠమునకు హారములునై యుండును. (సామెతలు 1:8,9)

ప్రియమైన బిడ్డలారా! పైన వ్రాయబడినవి చదివి గ్రహించారు కదూ! ప్రస్తుతం మనం గమనించినట్లైతే ఎంతో మంది బిడ్డలు తమ తల్లిదండ్రులను చూడక నిర్లక్ష్యం చేస్తున్నారు. గలతి 6:7 ప్రకారం మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును అని చెప్పిన విధంగా ఇప్పటి నుండి అయినా ప్రతి బిడ్డ తమ తల్లిదండ్రులను ప్రేమించి దేవుని దీవెనతో పాటు తల్లిదండ్రుల దీవెనలు పొందవలెనని కోరుచున్నాను.

**పాఠకులకు**
**వ్యాసకర్తలకు**
**పత్రిక సహకారులకు**
**క్రీస్తుపుట్టుక**
**శుభాకాంక్షలు**

# కీ॥శే॥ వై.యస్. చిన్నకొండా రెడ్డి గారు

4

**తండ్రిని గూర్చి... ప్రకాశం రెడ్డి**

నా పేరు ప్రకాశ్ రెడ్డి. మా కుటుంబములో నేను ఆరవ సంతానం. ఇప్పుడున్న వారిలో నాల్గవవాణ్ణి. కుమారులలో రెండవ సంతానం. మా అన్న ఆనంద్ రెడ్డిగారికి నాకు మధ్య ఇంకొక అన్న ఉండేవారు. నాకు ఊహ తెలియకముందే వారు మరణించారని తెలుసుకున్నాను. మా నాన్న గారు మా పుట్టిన రోజుల వివరాలలో రాసినట్లుగా పెద్ద కుమారుడు ఆనందరెడ్డి, రెండవ కుమారుడు ప్రకాశ్‌రెడ్డి, మూడవ కుమారుడు జోసఫ్ రెడ్డి. రెండవ కుమారుడు ప్రకాశ్‌రెడ్డి మరణానంతరం నా పేరును ప్రకాశ్ రెడ్డిగానే ఉంచారని రికార్డులు వల్ల తెలుసుకున్నాను.

పేరుకు నేను రెండవ కుమారుణ్ణి అయినప్పటికి, అన్నయ్య ఆనంద్‌రెడ్డి వివాహం అయిన తర్వాత హైదరాబాద్ లో ఉండటం వలన, నేను పెద్దవాడిగా అన్ని విషయాలు ఇంటి దగ్గర చూస్తూ ఉన్నాను. నాకంటే వయసులో పెద్దవారు ఉన్నా పెద్దరికం నేను అలవర్చుకున్నాను. అది కేవలం మా తండ్రి గారి ఆశీస్సులు మరియు దేవుని కృపగానే భావిస్తాను. నాకు అందరి దగ్గర ఎక్కువ చనువు ఉండేది. ఎవరికి ఏ అవసరం వచ్చినా నా దగ్గరకు వచ్చేవారు. అలా నన్నెంతో గౌరవిస్తూ ఉండేవారు. అన్నదమ్ములలో ఎవరికి ఏ కష్టం వచ్చినా అందరం ఒకే మాటమీద ఉండేవాళ్ళం. అన్న ఎప్పుడు వచ్చినా అందరిని వ్యక్తిగతంగా వచ్చి పలకరించేవారు. మేము హైదరాబాద్ వెళ్ళినా అలాగే వెళ్ళేవాళ్ళము.

1973సం॥ అక్టోబర్ నెలలో రేణుగుంటనుండి బాలపల్లె రైల్వే కాంట్రాక్టుకు మూడు – టెండర్లకు ఆహ్వానం వచ్చింది. అందులో మొదటిది, మూడవది మాకు వచ్చాయి. "వై.యస్.సి. కొండారెడ్డి & కంపెనీ" పేరు మీద టెండర్లు వచ్చాయి. రెండవది అనంతపురం కాంట్రాక్టరు హంపిరెడ్డి గారు ప్రారంభించారు. అనుకోకుండా 1974సం॥ ఏప్రిల్ నెలలో డీజిల్, పెట్రోల్, లారీ విడిభాగాలు రేట్లు విపరీతంగా పెరగడం వలన, కొన్ని లారీలు సరిగా పనిచేయనందున, కూలీల రేట్లు పెరగడం వలన పనిలో నష్టం రావడం మొదలైంది. 1974సం॥ ఆఖరుకు మొదటి దశ పని పూర్తి చేయగలిగాము. అప్పటికి పెట్టుబడులు పోయి పనిలో విపరీతంగా నష్టం రావడం వలన మూడవ రీచీ పనులు నిలిపి వేయాల్సిన పరిస్థితి కనబడింది. పని విడిచి పెట్టినట్లైతే 20,000రూ/- డిపాజిట్టు మాత్రమే పోతుంది, లేనియెడల రోజూ రెండు లేక మూడు వేలు అదనంగా నష్టపోవలసి వస్తుందని చెప్పారు. పనులు నిలిపివేస్తే 20,000రూ/- డిపాజిట్ ఇవ్వరు.

ఆ పని కొనసాగిస్తే రోజుకు 2 వేలు నుండి 3 వేల రూపాయల వరకు నష్టంతో పని చేయాల్సివస్తుందని నాన్నగారికి తెలియజేసి పని ఆపేద్దాం అని అడిగాము. అప్పుడు ఆయన మనం సంపాదించినదంతా కాంట్రాక్టులోనే గనుక అంతా పోయినా పర్వాలేదు, కొండారెడ్డి పని వదిలిపెట్టి పారిపోయాడనే చెడ్డపేరు మనకు రాకుండా చూడండని మాకు చెప్పారు. అప్పుడు వారి మాట ప్రకారం పనులు ప్రారంభించాము. ఆ సమయంలో మా చిన్నాన్న గారు కోడూరులో ముగ్గురాయి పనులు చేస్తుండేవారు. అప్పుడప్పుడు బట్వాడాలకు డబ్బు అడిగినప్పుడల్లా సహాయం చేస్తుండేవారు. బిల్లు వచ్చిన వెంటనే తిరిగి డబ్బు చెల్లించేవాళ్ళం.

ఇలా జరుగుతున్న సందర్భములో రెండవ కాంట్రాక్టరు అప్పులు ఎక్కువ చేసి పనిలో నష్టం రావడం వలన ఆత్మహత్య చేసుకున్నారు. తర్వాత ఆ పనిని నెల్లూరు వాళ్ళు చేపట్టారు. 1976సం॥ దివిసీమ వర్షాలు కారణంగా తుఫాను సమయంలో పనిలో అపారమైన నష్టం వాటిల్లింది. 1977 సం॥లో పోయిన నష్టం పూడ్చమని నాన్న గారు ఇండనీర్లను అడిగారు, గాని వారు అందుకు సమ్మతించలేదు. కనీసం చేసిన పనికి బిల్లులు ఇవ్వమని అడిగినా పని పూర్తయ్యాకే చేస్తామని చెప్పడం వలన ఇన్‌స్పెక్షన్ మధ్యలో ఆఫీసర్స్‌తో విభేదించి వారితో ఓ ప్రాముఖ్యమైన మాట చెప్పారు. పనులు నిలిపివేస్తున్నామని చెప్పి సామానులతో మమ్ములను ఇంటికి రమ్మని చెప్పి ఆయన వెళ్ళిపోయారు.

అప్పుడు నాన్నగారు వారితో అన్న మాట – ఇంత చేసినా మీరు నన్ను అర్థం చేసుకోలేదని అన్నారు. అప్పుడు అక్కడున్న ఆఫీసర్లు అందరూ నా దగ్గరకు వచ్చి మీ నాన్నగారికి నచ్చ చెప్పి పనిని పూర్తిచేస్తే రెండు నెలల్లోగా మీ పేమెంట్ మొత్తం ఇప్పించే ఏర్పాటు చేస్తాము. ప్రస్తుతానికి కొంచెం పేమెంట్ ఇస్తామని నన్ను నాన్నగారి దగ్గరకు పంపారు.

నేను నాన్నగారిని ఒప్పించి బెంగుళూరు ఆఫీసుకు తీసికెళ్ళి సి.ఇ.గారితో రాజీ చేయించి పని పూర్తిచేసేటట్లు మాట్లాడాము. 1978సం॥లో పనిని పూర్తిచేసి ఫైనల్ బిల్లు రాయించి ఇంటికి వచ్చేసాను. వచ్చాక రైల్వేమీద ఆర్‌బిట్రేషన్ పోయి దాదాపు 6,00,000/– రూపాయలు ఆ రోజుల్లో రాబట్టగలిగాము. ఆ క్లిష్ట పరిస్థితులలో ఉన్న ఆస్తులు అమ్మవలసి వచ్చింది.

ఆస్థిపరంగా విడిపోవడం: ఆస్థిపరంగా మా అన్నదమ్ములకు ఎప్పుడూ విభేదాలు లేవు. దయచేసి గమనించండి – మా అన్నదమ్ముల మధ్య ఎలాంటి విభేదాలు లేవు. కాని 1979సం॥లో ఆస్థిపరంగా విడిపోయినాము. అలా జరగడం నాకు ఏ మాత్రం ఇష్టం లేకపోయినా అందరితో పాటు సర్దుకు పోయాను. విడిపోయినా నాన్నగారిని నా దగ్గర ఉండమని కోరాను. తమ్ముడు చిన్నవాడు, పొలాలు ఒక్కడే చూడలేడని, వేరే పనులు తను చేయలేడని నాన్నగారు తమ్ముని దగ్గరనే ఉంటానని అన్నారు. ఆ సమయంలో తన జరుగుబాటుకు ఏర్పాటు చేసితిమి. అందులో నుండి కొంత వాపసు చేస్తూ, ఆయన – తండ్రిగా నాకు ఒక బాధ్యతను గుర్తుచేశారు. మీరు దండిగా సంపాదించినప్పుడు నేను ఖర్చు చేయగలను, నా కొడుకులు ఇబ్బందిలో ఉన్నప్పుడు నేను బ్యాంకులో డబ్బు దాచుకోవటం నాకు ఇష్టం లేదని అన్నారు.

ఆ మాట విని నేను కన్నీళ్ళ పర్యంతం అయ్యాను. ఆ రోజు నుండి ఫ్యాక్టరీ కట్టాలనే నిర్ణయానికి వచ్చి రేయింబగళ్ళు కష్టించాల్సి వచ్చింది. పిల్లలు ఎదిగారు, చదువులో కొనసాగుతుండగా స్వంతగా కాంట్రాక్టుపనులు, రైల్వే కేసులు అన్ని చూసుకోడానికి సమయం సరిపోయేదికాదు. బైబిలు చదవడం క్రమంగా తగ్గింది. పాటలు మాత్రం నిద్రవచ్చే వరకు పాడుకునేవాణ్ణి. నా భార్యమాత్రం నిత్యం ప్రార్ధనలో గడుపుతూ దేవునిపట్ల నమ్మకంగా కొనసాగేవారు.

**(సశేషం)**


## ఎస్.యం.ఎస్. (వాయిస్/టెక్ట్స్) పరిచర్య




**ఎవరైనా ప్రతిరోజు దేవుని వాక్యము (టెక్ట్స్) ఉచితంగా పొందగోరినచో లేదా మీ ప్రియులకు పంప గోరినచో**

**99 0 88 22 365** Days

**నెంబరును సంప్రదించగలరు.**

ప్రతిరోజు 'హన్నాకృప' పాఠకులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు దేవుని వాక్యము SMS చేయుటకు సహకారము అందించుచున్న వారందరికి వందనములు. ఈ పరిచర్య ద్వారా ఎంతోమంది ఆత్మీయ మేలులు పొందుచున్నందుకు దేవునికి స్తోత్రములు చెల్లించుచున్నాము.

# శారా అబ్రాహాము

కాకినాడ

మా వారి అన్నగారి కూమారుని భార్య గర్భిణిగా నున్నప్పుడు బిడ్డ అడ్డం తిరిగింది. పదివేలు రెడీచేయమని డాక్టరమ్మ చెప్పిందంట. యేసయ్యకు అసాధ్యం కాదు సుఖమైన ప్రసవం జరగాలని ప్రార్ధన చేసాను. తెలిసిన దైవజనులతో ప్రార్ధన చేయించాను. సుఖమైన ప్రసవం జరిగింది. పాప పుట్టింది. ఈ స్వీటికి ఇప్పుడు 12 సం॥ల వయసు దేవునికి స్తోత్రములు.వాళ్ళకే రెండవసారి, ఆడపిల్ల అని స్కానింగులో తెలిసి బహుగా విచారిస్తుండగా, మరల చెప్పాను దేవునికి అసాధ్యం ఏది లేదని, స్కానింగ్‌నే మార్చగల శక్తివంతుడని అవయవములు ఆయన చేతిపని అని మరల ప్రార్ధనలు చేయించాను. మంచి అందమైన దొరలాంటి బాబు పుట్టాడు. దేవునికి స్తోత్రములు.

మా రెండవ పాపకి మొదట బాబు తర్వాత ఆడపిల్ల కావాలని, శుక్ర, ఆది వారాల్లో పుట్టాలనీ తెల్లగా పుట్టాలనీ సుఖమైన కాన్పు యివ్వాలని కోరి ప్రార్ధించగా ఆశీర్వాదంతో ఆడపిల్ల పుట్టింది. ఇప్పుడు ఏడవతరగతి చదువుతుంది. నా బిడ్డలు ముగ్గురికి దిష్టిలు తీయించటం, తావీదులు కట్టటం అన్ని చేసేదాన్ని. కాని యేసయ్య మార్గాన్ని ఎన్నుకున్నాక - ఏ దిష్టిలూ, దిగదుడువులూ లేవు. నా కుమారుని బిడ్డకి ఏ దిష్టి తీయము, ప్రార్ధన.

పూజలలో ఉండగా దెయ్యం అని, గాలి అని దిష్టిలకి అదీ చాలా భయపడేదాన్ని. కాని యేసయ్యలోకి వచ్చాక ఆయనతోడులో, ఆయన కృప అనే గొడుగులో ఉండి, ధైర్యం పెరిగింది. మరణం అయినా భయంలేదు.

భర్త చనిపోయిన స్త్రీని చూడటానికి మన సాంప్రదాయం ఒక నియమం ఏర్పడింది. కాని ఆ నియమం లో యేసు దేవునిలోకి వచ్చాక ఏవీ పాటించటం లేదు. భ్రమలో బ్రతికేదాన్ని అని తెలుసుకున్నాను. క్రైస్తవ్యంలో నాకు తెలిసిన ప్రపంచంలో, గొడ్రాళ్ళు లేరు, అవివాహులు లేరు. ఎందరో త్రాగుడు అలవాటున్న వారు, స్త్రీల అలవాట్లున్నవారు, సిగరెట్లు అలవాటున్నవారు, రౌడీయిజం వారు, మారిపోయి యేసుప్రభువుకి వారసులుగా జీవిస్తున్నారు. యేసయ్య పాపాన్ని వదిలి పరిశుద్ధంగా జీవించమన్నాడు. క్రైస్తవులలో పెళ్ళికి ముహూర్తాల నియమం లేదు, ఇది నాకు నచ్చింది. పెండ్లిడ్లకి ముహూర్తాలు పెట్టించే వారు - యేసయ్యని ఎరుగనివారు.

మా వారు షుగర్ వలన చనిపోతారని చాలా బెంగపడేదాన్ని. ఆయన కన్నా చిన్నవారు, ఆయన తర్వాత షుగర్ వచ్చిన వారు చనిపోయారు. మావారికి రిటైర్ అయ్యే వరకు కాపాడి మరణం రానీయవద్దని, రిటైర్ తర్వాత ప్రతి ఆదివారపు ఆరాధనకి తీసుకొని వస్తానని మీటింగ్‌లకు, ప్రార్ధనలకు వస్తారని, యేసయ్యకు మాట ఇచ్చాను. అలా అయితే ఘనంగా కృతజ్ఞతా స్తుతి ఆరాధన పెట్టిస్తాననీ యేసయ్యకు ప్రార్ధించాను. డ్యూటీలో ఉండగా చర్చికి, మీటింగ్స్‌కి వచ్చేవారు కాదు, చాల విసిగిపోయేవారు. డ్యూటీ చేసి వచ్చాక భక్తి ఉండేదికాదు మా వారికి. నాతో ఎందుకు? నువ్వు వెళ్తున్నావుగా చాలు అనేవారు. రిటైర్ అయ్యే వరకు కాపాడమని, వేడుకున్నాను. 27-9-2009న కూడిక, కృతజ్ఞతా స్తుతి ఆరాధన మరియు రిటైర్ మెంటు ఫంక్షన్ అని పాంప్లెట్స్ వచ్చిన మర్నాడే సీరియస్ అయింది. 2009 ఆగష్టులో (3వసారి) జోడు కరచి కాలిబొటనవేలికి అడుగు భాగాన అసహ్యమైన పుండు వచ్చింది. తిమ్మిర్లవలన స్పర్శ కోల్పోయి, పుండు పెద్దదైనందున వ్రేలు కటింగ్ తప్ప దన్నారు. దేవునెంత గానో ప్రార్ధించి, ఎందరికో ఉత్తరాలు రాసి అనేక దైవజనులతో ప్రార్ధనలు చేయించాను, నేను కన్నీటితో ప్రార్ధించాను. పక్షవాతం కూడ వచ్చింది. పాస్టర్ల ప్రార్ధన, నా ప్రార్ధన విన్నాడు దేవుడు. స్తుతి కూటం రోజుకి సాతాను - కూటం అపుతుందేమో అని 'ఎంత కలవరం' చెందానో యేసయ్యకే తెలుసు. నీ నామానికి అవమానం కలిగించకు తండ్రి! అన్యజనులలో మమ్ముల్ని సిగ్గు పరచుతావా? కృతజ్ఞత కూడికతో నీ నామాన్ని ఘనపరిచేలా దీవించు అని ఏడుస్తూ ప్రార్ధించాను. టి.వి. పాస్టర్లకి కూడ ఏడుస్తూ ఫోన్లు చేసాను. సరిగ్గా 27వ తేదిన ఉదయం నుండి వర్షమే! టెంటుబాయ్ టెంటు వేస్తూ, 'వర్షంలో

ఏంటండీ?' అన్నాడు. 'ఆశీర్వాదపు జల్లు, ఇది నీవు సరిగా టెంట్ వేయి' అన్నాను. ఆ మధ్యహ్నం సరిగా అదే సమయానికి వంటవాళ్ళు వచ్చారు. నేనే పొయ్యి వెలిగించి లోపలికి వెళ్ళి కన్నీటితో ప్రార్ధించటం మొదలు పెట్టాను. "తండ్రి ఇంక నీ చిత్తం. తుఫాను రప్పించినా సరే, ఇది నీ కొరకు ఏర్పాటైన కూటమే, మా శుభకార్యాలు కాదు" అని దుఃఖంతో చేసాను. ప్రార్ధన సాయంత్రం 7,8 గంటలకు అంతా రెడీ అయింది. చినుకు ఒక్కటైనా లేదు. దారిన వచ్చేపోయే అన్యులెందరో – వీధిలోని వారు కూటం చూసారు, పాల్గొన్నారు. పెళ్ళిలా జరిగిందన్నారు. మీ దేవుడు చాల గొప్పవాడు అని అన్యులే అన్నారు. చాల సంతోషించాను. స్టేజిపై మావారితో రెండు మాటలు సాక్ష్యం చెప్పించాము. దేవుని నామాన్ని చాలా ఉజ్జీవంతో మహిమ పరిచాము. ఆరు నెలలకి, కుర్రాడిలా తయారైనాడు అని మా వారి ఫ్రెండ్స్ అంటుంటే మా గొప్పతనం కాదు మా యేసు తండ్రి కాపుదల అని చెప్పాను. ఏ దుష్టశక్తులు మావారిని ఏమి చేయలేకపోయినవి. హల్లేలూయా!

మా వారికి 2008 మే లో కంటి ఆపరేషను, 2009 డిశెంబరులో హైడ్రోసెల్ ఆపరేషను – సక్సెస్ అయినవి. డాక్టర్లే ఆశ్చర్యపోయారు. కుట్లు అతి సులువుగా వూడినాయట. హైద్రాబాదులో నాకు 2008లో కళ్ళల్లో శుక్లాలున్నాయని ఆపరేషను చేయించుకోవాలని హెచ్చరిక చేసారు. అవి కూడ ప్రార్ధనలు చేయించుకున్నాక స్వస్థత కలిగింది. అదే మే నెలలో మోకాళ్ళ నొప్పులకు టెస్ట్ చేయిస్తే, రెండు మోకాళ్ళలో శీలలు తిరిగిపోయినాయని ఆపరేషను రెండు కాళ్ళలో చేయాలన్నారు. హైద్రాబాద్‌లో మళ్ళీ ప్రార్ధనలే చేయించాము. ఆపరేషన్స్ అయ్యేంతవరకు మేడ మెట్లు ఎక్కవద్దనీ, క్రింద నేలపై కూర్చోవద్దని అందాకా ఫిజియోథెరపీ చేయించుకోవాలన్నారు డాక్టరు. దేవుని కృప వలన ఇంకా ఆశీర్వాదాలు కలిగించారు. మోకాళ్ళ నొప్పులు తగ్గాయి. దేవునికే మహిమ ఘనత కలుగును గాక!

2008లోనే హైదరాబాదు వెళ్ళినప్పుడు మావారికి బ్రెస్టుపెయిన్ వచ్చింది. కిడ్నీ ప్రాబ్లెం కూడ వచ్చిందని వైద్యులు స్కానింగు చేయించమన్నారు. యేసు దేవుని మహిమ వలన హార్ట్, కిడ్నీ రిపోర్టులో ఏమి లేదని తెలిసి చాలా సంతోషించాము. మా ప్రార్ధనలు ఆలకించు దేవుడని మరొకసారి ఋజువైంది.

ఒకసారి మా బాబుకి హిందూ వివాహం జరిగించిన మూడు నెలలకే మావారు బస్సులో రాకుండ లేటయిందని ఎన్నడు లేనిది ఆటోలో వచ్చారు. కాని సాతాను శోధన, ఆటో ఢీ కొని మా వారితో ఉన్న అందరూ నేలపై పడిపోయారు. మా వారికైతే చర్మం రఫ్ అయి చేతులకు, మోకాళ్ళకు చిన్న దెబ్బలు తగిలి, తెల్ల డ్రస్సంతా రక్తపు మరకలతో తూలుతూ వచ్చారు పిచ్చివాడివలె. ఆయనతో పాటు ఆటోలో ఉన్న వారికి వివిధమైన దెబ్బలు తగిలి హాస్పిటల్‌కి వెళ్ళారట, మా వారు పదిరోజులు బెడ్‌రెస్టు తీసుకుని మరల డ్యూటీకి వెళ్ళారు. ఏ కాలో, మెడో, నడుము, చేతులు (ఈ వయస్సును బట్టి షుగర్ ముదిరి పోయి ఉన్నవారు) విరిగి హాస్పిటల్ ఉండవలసిన వారు. కాని గొప్ప దేవుడు నా భర్తను కాచి కాపాడారు.

ఒకసారి మా అబ్బాయికి స్కూటర్ యాక్సిడెంటు అయింది. వెనుక కూర్చున్న నేను ఎగిరి దూరంగా సైడ్ కాలువ అంచున వెల్లికిలా పడిపోయాను. చేతిలో పర్సు మరో వైపు పడిపోయింది. ఫ్రంటులో 3,4 సంవత్సరాల మా కుమార్తె బిడ్డ ఉదయ్ కూడా పడిపోయాడు. నా కళ్ళ జోడు, చేతికి నిండుగ ఉన్న గాజులు, వాచీ ఏదీ బ్రేక్ కాలేదు. దేవుని కాపుదల ఆయన్ని పూర్తిగా నమ్మిన వారికి ఉంటుందని ఇంతకంటే ఏం నిదర్శనం కావాలి? దేవునికి స్తోత్రములు. మా మనుమడికి గాని, నాకు కాని ఏ విధమైన దెబ్బలు తగలేదు. ఒకసారి ఆరాధన అవగానే వెంటనే ఒకరి స్త్రీల మీటింగ్‌కెళ్ళుతున్నాను. లైను క్రాసు చేస్తుండగా అటు వెళ్తున్న పెద్ద ఆవు సడన్‌గా (సాతాను దానిలో ప్రవేశించిందేమో) ఇటు రాగానే దాని పొట్టకి నా స్కూటరు గుద్దింది. అంతే స్కూటర్‌తో పాటు గోడపై పడిపోయాను. చూసినవారు నా కేదైనా దెబ్బతగిలి ఉంటుందని భయపడి నన్ను పైకి లేపారు. గాజులు, వాచీ, కళ్ళజోడు ఏమి కాలేదు. నాకు ఏమి కాలేదు. హల్లేలూయా! దేవునికి స్తోత్రం.

**(సశేషం)**

# గొల్లపల్లి నతానియేలు

ప్రథమ రచయిత
కీ.శే. యం. ప్రకాశం

ఎన్.యమ్. సుందరమణి గిడియన్

**1. వంశము - జననము - వంశ సంప్రదాయములు**

గొల్లపల్లి నతానియేలు గారి పూర్వీకులు బొబ్బిలి పట్టణానికి సమీపంలో ఉన్న గొల్లపల్లి గ్రామ వాస్తవ్యులు. ఆ దినాల్లో బొబ్బిలి వైభవముగల సంస్థానం. వారి పోషణ క్రింద అనేక మంది వేరువేరు వృత్తులయందు ప్రసిద్ధి గలవారు విరాజిల్లుతూ ఉండేవారు. బొబ్బిలి 17,18 శతాబ్ధాలలో ఆంధ్రప్రదేశ్‌లో పేరెక్కిన సంస్థానం. బొబ్బిలి యుద్ధం, దాని సాహసకార్యాలు అందరికి తెలిసినవే.

బొబ్బిలి సంస్థానంలో బహు పరాక్రమశాలులుండే వారు. వీరిలో ఎక్కువ మంది బోయ కులస్థులు. బోయలు చాలా పరాక్రమశాలురు. వీరికి ఆటల యందు ఆసక్తి ఎక్కువ. దేహ పరిశ్రమ యందు దీక్ష కల్గినవారు. వీరి పరాక్రమం సుప్రసిద్ధమని లోకమంతటికి తెలుసు. మహా శూరుడైన హైదరాలీ సైన్యమంతా బోయ జాతి వారేయని సర్ తామస్ మన్రో యను ఆంగ్లేయ చరిత్రకారుడు వ్రాసాడు. జింజికోటను బహుధైర్యంగా కాపాడిన శివాజీ సైన్యమంతా బోయజాతి వారే. మరియు వీరు కమ్మరం, వడ్రంగం, వ్యవసాయం వృత్తిగా కలిగియుండేవారు.

బోయ మతస్థాపకుడు వెన్నుడని, మరికొందరు నిషిధుడని, మరి కొందరు వాల్మీకియని చెప్తూ ఉంటారు. వీరిలో ముఖ్యమైన తెగలు ఉరుబోయలు, మ్యాసబోయలు. ఉరుబోయలు సారాయి త్రాగుతూ, మాంసాహారులై యుండే వారు. వీరిలో ఇంకను అనేక చిన్న తరగతులున్నాయి. కిరాతక బోయలు కొండల మీద నివశించేవారు. మ్యాస బోయలు సున్నతి చేసుకొనేవారు. అప్పుడు వారు పంచ కావ్యం అనే మమంత్రం చదివేవారు. వారికి తంగేడు చెట్టు చాలా పవిత్రమైనది. దానికి పువ్వులు, కొబ్బరి కాయలు మొదలైనది అర్పించి పూజ చేసేవారు.

వీరి గోత్రములో ప్రసిద్ధులు - గొల్లపల్లి వీరా నాయకుడు మరియు దొండపాటి పుల్లా నాయకుడు. వీరు బొబ్బిలి సంస్థానంలో మల్లశాస్త్ర నిపుణులు. జెట్టివాళ్ళు, మల్లులు, మహారాజులు ఎక్కడికి వెళ్ళినా వారిని అనుసరించి వెళ్ళుట అభ్యాసం. అటు తరువాత ఫ్రెంచి వాడగు బుస్సీ ధాటికి వీర బొబ్బిలి నిలువలేక పోవుటచే బొబ్బిలి వారి వంశం క్షీణించింది. ఆ కారణాన, వీరిద్దరు ఆధారం లేక దరిద్రులయ్యారు. వీరిద్దరు మేనత్త మేనమామ బిడ్డలు. వీరు దీర్ఘకాయులు, బలశౌర్య ధైర్య, స్థైర్య గుణములు కలవారు.

పిఠాపురం సంస్థానాధిపతులొకసారి కాశీయాత్రకు పోయి, తిరిగి వచ్చుచూ ఆలసటచే బొబ్బిలి పురప్రాంతంలో మకాము వేశారు. పుల్లా నాయకుని, వీరానాయకుని చూచి వారిద్దరిని తమ ఆధిపత్యము క్రిందికి రమ్మని పిలిచినప్పుడు వారిద్దరు అంగీకరించి పిఠాపురమునకు ప్రయాణము చేసి ఆ సంస్థానములో ముఖ్యులుగా ఏర్పడ్డారు. కొన్నాళ్ళు తరువాత ముమ్మిడివరం పోయి, ఏడు సంవత్సరాల పన్ను వసూలు చేశారు. ఆ మీదట వీరానాయకుడు గౌతమి గోదావరి దాటి మల్లావర మందు స్థిర నివాస మేర్పర్చు కొన్నారు. ఇది హిందువులు నమ్ము దక్షిణ కాశీ అనబడే కోటిపల్లి పుణ్యక్షేత్రమునకు వెళ్ళే కాలువ గట్టున ఉంది. వీరానాయుకుడిక్కడే పెళ్ళి చేసుకొని, బిడ్డలను కన్నాడు. వీరనాయకుని సంతానంలో ఒకడగు బ్రహ్మనాయకుడు (బ్రహ్మాజీ) మన కథానాయకుని తండ్రి.

**2. బాల్యము, తర్ఫీతు, విద్య, విశ్వాసము**

వీరనాయకుని కుమారుడైన బ్రహ్మాజీ యొక్క భార్య పేరమ్మ. బ్రహ్మాజీ పొలం పని చేసేవాడు. రామభక్తుడు, నీతిధర్మాలను అనుసరించేవాడు. హిందూమతము నందుండే దీక్ష తన నొసటి బొట్టు నందు కనబర్చేవాడు. తెల్లని సుద్దతో నుదుటపై పెట్టి వర్ధనాలు దిద్దేవరకును భోజనము చేయువాడుకాదు. అట్టి రామభక్తుని ప్రథమ భార్య పుత్రుడు నతానియేలు. 1839సం॥ మల్లావరంలో పుట్టాడు. కుమార్తె

పేరు అచ్చుమ్మ. ఒక రచయిత ఈ బిడ్డ పేరు అప్పయ్య అని రచించారు. నతానియేలు గారి సమకాలికుడు శ్రీ మోర్త ప్రకాశం గారు ఈయన పేరు తానేలయ్య అని వ్రాశారు.

నతానియేలు తల్లిదండ్రులను సన్మానిస్తూ వినయ భయభక్తులతో మెలిగేవాడు. గ్రామస్తులందరి దయకు పాత్రుడైనవాడు. అతని జ్ఞాపకశక్తి వర్ణనాతీతము. అతి సుందరుడు. బంగారుఛాయ గలవాడు. కిన్నెర వంటి తన కంఠంతో వేడుక గొలుపుచుండేవాడు. ఒక మారు విన గలిగితే ఎంత పెద్ద కీర్తననైనా, పాటనైనా తిరిగి అనర్గళంగా పాడేవాడు. నతానియేలుకు 12 సంవత్సరములు రాగానే రామకీర్తనలు, తత్వాలు, రామావతారం, పాండవకథలు, లక్షువమ్మ, కామమ్మ, సీతమ్మ వారి పాటలు, బొబ్బిలి పాట పాడేవాడు. కాని కొంచెం దుడుసుతనం గలవాడు.

నతానియేలు గారికి హిందూ మతాచార ప్రకారం గా బాల్యంలో బ్రహ్మాజీ బొమ్మల పెండ్లి చేశాడు. కుమారుడు సురూపుడైనా మేఘచ్ఛాయి గలిగిన కోడలిని సమకూర్చాడు. కుమారుని దృష్టి దోషం తగలకుండా కోడలిని కుమారుని కంటే అతి గారాబంగా చూచేవాడు. వివాహలగ్నం నిశ్చయం కాగానే మిగిలిన బిడ్డలందరికిని భయంకరమైన స్ఫోటకం చుట్టుకొని అందర్నీ భయకంపితులుగా చేసింది. పెద్దలం దరూ పెండ్లి మానవలసినదని బ్రహ్మాజీని హెచ్చరించారు. కాని ఆయన నిర్ణయాన్ని మాన్పలేకపోయారు.

వివాహకార్యం ముగిసింది. దేవుడు బాల్యం నుండే ప్రతిష్ఠించిన తన సేవకునికి ఎట్టి బాధ కలుగలేదు. ఎట్టి అవమానం వాటిల్లలేదు. అప్పటినుండి బ్రహ్మాజీ తన కోడలిని గుర్తించి సంతోషించేవాడు. ఆ మూఢనమ్మకాలు అసత్యమని నతానియేలు నేర్చుకొని ఆటంకములు వచ్చినా వాటిని చూచి వెరవకూడదని భావించాడు. మిక్కిలి పట్టుదల చూపేవాడు. ఏపని పూనుకొనినా దానిని సంపూర్తిగా ముగించేవాడు.

బ్రహ్మాజీ ఆనకట్ట పని కొరకు పెద్ద కుమారునితో ధవళేశ్వరం వెళ్ళాడు. ఆనకట్టు నిర్మాణకుడగు శ్రీ కాటన్ దొర వారి ప్రియ భార్య నతానియేలు ముఖ లావణ్యం, గాత్ర మనోహరం చూచి సంతోషించి ప్రేమతో పలుమార్లు ఈ చిన్నవానిని ఆశీర్వాదించేవారు. ఆనకట్ట పనికొరకు 7 సంవత్సరాలు ధవళేశ్వరంలో నిలిచిపోయారు. విల్యమ్ బౌడన్, పీటర్‌సన్ జేమ్సుగారు, సి. హెచ్. ఫ్రాన్సిస్సు గారు వేలకొలది పనిచేయుచున్న కూలీలకు సువార్త చెప్పారు. క్రీస్తు బోధను విని కొందురు నమ్మారు. బౌడన్ దొర వారి బోధను నతానియేలు వినినా తాను కుర్రవాడైనందున దాని ప్రస్తావనే తేలేదు.

ఈ సమయాన విశ్వసించిన వారిలో ఒకరగు మురమండ కాపురస్థులైన బళ్ళ ఫ్రాన్సిస్ (సుబ్బయ్య) గారు వందలాది కూలీలను సమకూర్చి వెలకతోడు, పాలతోడు గ్రామాలలో చెరకు ఫ్యాక్టరీలో పనిచేస్తూ ఉండగా, నతానియేలు కూడా సదరు ఫ్యాక్టరీ పనికి వెళ్ళారు. ఫ్రాన్సిస్ గారు రాత్రింబళ్ళు సువార్తను కూలీలకు ప్రకటించేవారు. ఫ్రాన్సిస్ గారి కుమారుడు చనిపోయిన సమయాన క్రైస్తవ్యం గూర్చిన ప్రథమ సంభాషణ జరిగింది.

ఇద్దరికి స్నేహమధికం అవగా, క్రీస్తుని గురించి సంభాషణ ఎక్కువైంది. పరిశుద్ధాత్ముని కిరణాలు హృదయం లోనికి సోకగా ఆయనలో విశ్వాసము చిగురించింది. ఆ మీదట ఫ్యాక్టరీ పని విడిచి స్వగ్రామమునకు వచ్చారు. తండ్రి మతం వేరు, కుమారుని తలంపులు వేరు. ప్రభువు గూర్చి ఇంకా అధికంగా తెలుసుకోవాలని ఆశ కలిగింది. తండ్రి గృహాన్ని విడిచి అత్తవారింటికి, అక్కడ నుండి భార్యతో కూడా కాలేరులో తన అక్క ఇంటికి వచ్చేశాడు.

ఫ్రాన్సిస్ గారిని దర్శించే వరకు ఆయనకు నెమ్మది లేకుండెను. కాలేరు నుండి మురమండకు పది మైళ్ళు దూరం నడిచి వచ్చి ఆయనతో ప్రభువును గూర్చి సంభాషించేవాడు. ఫ్రాన్సిస్ గారు నర్సాపురములోని “ఓపెన్ బాప్టిస్టు” వారిని దర్శించమన్నారు. బహు ఆసక్తితో 45 మైళ్ళ దూరం నడిచి శ్రీ జె. డబ్యూ బియర్, శ్రీ బౌడన్, శ్రీ అల్లీ సాహెబు వారితో స్నేహం కల్పించుకొని వారి ద్వారా సువార్త సత్యం బాగా తెలుసుకొని నూతన జీవము పొందారు. తనలో నాటుకున్న రామభక్తి నశించి క్రీస్తు భక్తి హెచ్చయింది.

**(సశేషం)**

# సువార్తలలోని యేసు కథ



మేషా అనే మోయాబు రాజు లక్ష గొఱ్ఱె పిల్లలని ఇశ్రాయేలు రాజుకి కప్పం కట్టేవాడు. కనుక గొఱ్ఱెలమీద మానవుల ప్రేమ ఎట్టిదో యేసు మాటలు వింటున్నవారు అర్థం చేసుకోగలరు.

అదీకాక యేసుప్రభువు తనే గొఱ్ఱెలకు మంచి కాపరినని – గొఱ్ఱెల కొరకు తన ప్రాణం పెట్టుతానని చెప్పేవారు. తప్పిపోయిన గొఱ్ఱె విషయములో మంచి కాపరి – ఎన్ని కష్టాలుపడి వెదకుతాడో అక్కడి వారందరికి తెలుసు.

అది దొరిగినప్పుడు దాని స్థితి ఎట్లున్నా కాపరి ఆనందం దానిని తన భుజాల మీద ఎక్కించుకొనప్పుడు అర్థమవుతుంది.

యేసు భుజాలమీద మోసిన సన్నివేశం తెలిస్తే, యేసును ఎవరూ విడచి పాపంలో పడలేరు.

తప్పిపోయిన గొఱ్ఱెను కాపరి కొట్టలేదు, తిట్టలేదు లేక హీనపరచలేదు.

యేసుప్రభువు తప్పిపోయిన గొఱ్ఱెపిల్లను గూర్చిన ఉపమానము చెప్పుచున్నప్పుడు – ప్రజలంతా ఆసక్తి కలిగి ఉంటారు. ఎందుకంటే పరలోకరాజ్యమును గూర్చి, దేవ దూతలను గూర్చి, దేవుని ప్రేమను గూర్చి, ఆయన మాట్లాడే టప్పుడు ఆయన పరలోకము నుండి వచ్చినవాడు కనుక అక్కడ సంగతులను, ఇప్పుడు భూమిమీద నివశించు మనుష్యులకు ఇక్కడ సంగతులను, పరలోక సంగతులను పోల్చి చెపినప్పుడు జనులకు బాగ అర్థం అవుతుంది.

మొదట ఉపమానములో మనుష్యులకు గొఱ్ఱెలకు పోల్చి దేవుని ప్రేమను గొఱ్ఱెల కాపరికి తన గొఱ్ఱెల యెడల ప్రేమను గూర్చి – తప్పిపోయిన గొఱ్ఱెను దండించక, తన భుజాల మీద మోసికొని ఇంటికి వచ్చి, తన స్నేహితులను, పొరుగువారిని పిలచి మీరు నాతో కూడ సంతోషించండి. తప్పిపోయిన నా గొఱ్ఱె మరలా దొరికినది అని చెప్పాడు. ఈ ఉపమానము అడవి, పొలము, కొండలు, మెట్టలు, అక్కడ వింటున్న వారికి తెలిసిన పరిస్థితులు.

ఇప్పుడు ఆయన అక్కడ నిలచి ఉన్న స్త్రీలతో తప్పిపోయిన స్త్రీలకు దేవుని ప్రేమను గురించి చెపుతున్నాడు.

పాలస్తీనా దేశములో యవ్వన స్త్రీకి వివాహము జరిగినప్పుడు ఆమె తన నొసలు మీదుగా తలవెంట్రుకలలో బిగించిన పది నాణెముల హారం ఇవ్వబడుతుంది. తెలుగు స్త్రీకి వివాహ సమయంలో తాలిబొట్టు వంటిది. అది చాల ముఖ్యమైన అలంకరణమే కాక విలువైనది. ఆ హారములో నాణెములు బంగారువైనా, వెండివైనా, ఇత్తడివైనా, వాటి యొక్క ఖరీదును బట్టికాక వాటి సంకేతానికే ఎక్కువ ప్రాధాన్యత కలిగి ఉంటుంది.

ఏ కారణం వలన అయినా ఆ నొసటి హారములో పదినాణాలలో ఒకటి లేకుండాపోతే, పోతే పోయింది అని అనుకోదు, కాని దానిని వెదకటానికి ప్రారంభిస్తుంది. ఈ స్త్రీ అడవిలో కొండలు కోనలలో వెదకటానికి బయలుదేరదు. అది ఇంటిలోనే ఉంటుందని అందుకై ఇంటి లోపల సాధారణంగా మనుష్యులు నడిచే బాటలోనే కాక మారు మూలల్లోను – సాధారణంగా మనుష్యులు స్థిరమైన సామాను క్రిందను వెదకటానికి దీపము ముట్టించి, చీపురు తీసుకొని చిమ్ముతూ, అది దొరికేంతవరకు ఆమె కండ్లు ఆతృతతో చూస్తూ ఉంటాయి. అది దొరికేంత వరకు మిగిలిన పనులన్నీ ప్రక్కన పెట్టి జాగ్రత్తతో వెదకుతుంది. తనకు కాకుండా ఆ నాణెం మరొకరి కంట పడేలోపల దానిని సంపాదించు కోవాలన్న ఆతృతతో వెదుకుతుంది.

అది దొరికినప్పుడు ఆమె కండ్లు మెరుస్తాయి. హృదయానందం అవధులు దాటిపోతాయి. అదే విధంగా మన పరలోకపు తండ్రి తప్పిపోయిన పాపి కొరకు ఆతృతతో వెదకేపనిలోనే ఉంటాడు.

పోగొట్టుకొనిన నాణెం దొరకగానే ఆ స్త్రీ వెంటనే తన నొసటి హారమును బయటకు తీసి హారంలో ఏ స్థానంలో నుండి ఆ నాణ్యం జారిపోయిందో అక్కడ దానిని పెట్టి సూది దారం తీసి కుడుతుంది. తర్వాత తన చెలికత్తెలను, స్నేహితులను అందరిని పిలచి నాతో సంతోషించుడి నేను పోగొట్టుకొనిన నాణెం దొరికింది అని చెబుతుంది.

# ప్రయాణంలో ఓ మజిలి

మా తల్లిదండ్రులు హన్నమ్మ కృపాదానంగారలు 1955లో సేవకు సమర్పించుకొని సేవ ప్రారంభించారు. 1960 నాటికి వీరికి ఆరుగురు కుమారులు, ఆరుగురు కుమార్తెలు. వీరందరు ఇప్పుడు కుటుంబాలతో ప్రభువును సేవించుచున్నారు.

వీరికి ఆరుగురు కుమార్తెలతో పాటు 1961 లో సహోదరి రాజాభాయిగారు ఒంగోలులో ఉద్యోగ రీత్యా వచ్చి, కృపాదానంగారి కుమార్తెలలో ఒకరిగా వారితో కలసి ఉన్నారు. తర్వాత శ్రీ కట్టుపల్లి యోహాను గారిని వివాహము చేసుకున్నారని తెలిసి, సహోదరుడు యోహాను గారిని 1995 లో తెనాలి ఐతానగర్‌లో అసంబ్లీస్ ఆఫ్ బిలివర్స్ ఫెలోషిప్ కాంపౌండులో చూసాను.

ఆనాటి నుండి వారు నన్ను గౌరవిస్తూ, నా సేవా కార్యక్రమములను ఆదరించుచున్నారు. వారికి ఆంధ్రప్రదేశ్ లోని అన్ని ముఖ్యపట్టణంలో, క్రైస్తవ సత్య గ్రంధాలయం అనే పేరున, తెనాలి ఐతానగర్ ముఖ్యకేంద్రముగా ఆంధ్ర ప్రదేశ్‌లోని అన్ని ముఖ్య పట్టణాలలో క్రైస్తవ వాఙ్మయము లను నడిపిస్తున్నారు. ఎక్కువ పుస్తకాలు వారే పబ్లిషింగ్ చేస్తున్నారు.

నా రచనలన్నీ వీరి గ్రంధాలయములలో లభ్యమౌ చున్నవి.

12 డిశెంబరు 2010 ఉదయం నా 20వ రచన "నా కుమారి" ని వారికి చూపించవెళ్ళాను. అప్పుడు వారు ప్రకాశం జిల్లా వేటపాలెం దగ్గర మూడు ఎకరాల విస్తీర్ణంలో వ్యాపించియున్న గ్రేహమ్ స్టెవార్టు స్టైయిన్స్ కాంపౌండు (తోట)లో జరుగుచున్న సహోదరుల కూడికకు ఉదయం పదిగంటలకు హాజరయితే అక్కడ శ్రీ కొమ్ము వినయ్‌కుమార్ రిటైర్డు సివిల్ ఇంజనీరు – మరియు ఛీఫ్ ఫంక్షనీరుగారిచే "నా కుమారి" గ్రంధావిష్కరణ జరిగిస్తామని చెప్పారు.

16-12-10 మధ్యాహ్నం భోజనాలు ముగించిన తర్వాత కాంపౌండులో నున్న పెద్ద హాలులో సహోదరు (పాష్టరు)లందరు కూడుకున్నారు.

ప్రార్ధన, వాక్యపరిచయము జరిగిన తర్వాత మొదట ఆంధ్ర క్రైస్తవ కీర్తనలలోని పాటలు రచించిన శ్రీ పంతగాని పరదేశిగారి తమ్ముడు – ప.గో. జిల్లాలో రిజిస్ట్రార్‌గా రిటైర్డ్ అయి ఇరవై సంవత్సరాలు సైకిల్ మీద దేవుని సేవచేసిన కొర్నేవిలియస్‌గారి ఆఖరి కుమారుడు, 75 క్రైస్తవ గ్రంధము లను రచించిన శ్రీ పి.జె. మనోహర్ గారిని మొదట సన్మానించారు.

రెండవదిగా ఖమ్మం జిల్లాపరిషత్ ఆఫీసు సుపరి టెంటుగా రిటైరైన శ్రీ డి. సుందరసింగ్ గారిని సన్మానిం చారు.

మూడవదిగా ఇరవై క్రైస్తవ నవలలు రచించిన డా. కొడవటికంటి గారిని సన్మానించారు.

ఆ సభకు హాజరైన యాభైమంది సన్మానికులకు "నా కుమారి" గ్రంధములను యోహానుగారు కొని ఇచ్చారు.

సహోదరుడు యోహానుగారి ప్రార్ధన ఆశీర్వాదాలతో సభ ముగిసింది.

## పాఠకులకు, వ్యాసకర్తలకు,పత్రిక సహకారులకు నూతనసంవత్సర శుభాకాంక్షలు

# పుస్తక సమీక్ష

**మనసు లోతుల్లోకి దూరి ... (కవితా సంపుటి) డా. ఎన్. విజయకుమార్ రావు**

క్రైస్తవ తెలుగు సాహిత్య భాషలో విప్లవాత్మకమైన మార్పులు తేవాలని, అది ఒక ఉద్యమంగా చేస్తే గాని సాధ్యపడని ఈ కవితా సంపుటిలో రచయిత "నా నుడికారం" అని వ్రాస్తూ ఆయన లక్ష్యాలు, ధ్యేయాలు వివరించారు. ఆ మేరకు ఆయన చేసిన ఒక ప్రయోగమే ఈ పుస్తకం. ఇది క్రైస్తవ బుక్ డిపోలలో మాత్రమే గాక అన్ని పుస్తక విక్రయశాలల్లో లభించేలా చేయాలని ఆయన దీక్ష.

**"క్రైస్తవ సాహితీక్షేత్రంలో విరబూసిన ముద్దబంతి పువ్వులు, ముద్ద మనోహరాలు, ఎదపై సవ్వడి చేసే మువ్వలు, గుండెల్ని చీల్చి కోసే గుళికలు"**

రెవ. డా॥ దాస్‌బాబు

**తన కథానాయకుల "మనసులోతుల్లోకి తెలుగు పాఠక ప్రపంచానికి ప్రభోదాత్మకమైన ఆధ్యాత్మిక క్రైస్తవ విశ్వాస పుష్ప పరిమళాలను పంచారు"**

వేద శ్రీ రెవ. డా॥డి. డానియేలు

**"భాషాపరంగా చూస్తే ప్రతి పదంలోనూ, ప్రత్యక్షరంలోనూ తెలుగు వెలుగు జిలుగులు నేత్రపర్వంతో పాటు శ్రోతృపర్వం చేస్తున్నాయి"**

డా. మీగడ రామలింగస్వామి

విశాఖపట్నం16

## ప్రతులకు :

**అల్ఫా బుక్ సెంటర్**
73, ఎన్.టి.ఆర్. కాంప్లెక్స్
గవర్నరుపేట, విజయవాడ – 520002

**అల్ఫా బుక్ సెంటర్**
గురుద్వారా ప్రక్కన
స్టేషన్ రోడ్
సికింద్రాబాద్ – 500025

డా.ఎన్. జయకుమార్ రావు
50-44-4, సీతమ్మధార
విశాఖపట్నం -13